జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 10 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 269 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?



- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోంది
- ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోంది


# రెండు నెలల్లో సేవలన్నీ వాట్సప్‌లో

- పపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా
- డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు
- వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయి
- రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయి
- అన్ని నియోజవర్గాల్లో ఎంఎస్‌ఎంఈల ఏర్పాటు: చంద్రబాబు
- "టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్.. భవిష్యత్‌లో అదే కీలకం
- భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి
- ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం
- అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు
- విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం



**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎ స్ఎంఈలు ఏర్పాటు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. "టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. - మిగతా3లో



## 'మోదీ 3.0'కు 11 ఏళ్లు

- వికసిత్ భారత్ ఎజెండానే తమ లక్ష్యం
- ఈ ఏడాది పాలనలో ఆపరేషన్ సింధూర్ , వక్ఫ్ సంస్కరణలు, ప్రపంచ దేశాల్లో భారత దేశ ఖ్యాతి పెరిగింది
- ఇటీవలే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించింది
- త్వరలోనే మూడో స్థానానికి చేరుతాం
- ప్రధాని మోదీ సంచలన ట్వీట్

## 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగం



- ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



## యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు


- సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసుల అరెస్టు
- హైదరాబాద్ నుంచి ఏపీకి తరలింపు
- కొమ్మినేనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

## పోలవరం డి వాల్‌పై ఆ వార్తలు అవాస్తవం



- పోలవరం ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించి పనులు చేస్తుంటే వైకాపా కరపత్రికలో అవాస్తవాలు ప్రచురిస్తున్నారు.
- నాడు నిర్లక్ష్యంతో పోలవరం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారు.
- ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

## తొక్కిసలాట కేసులో మరో మలుపు..




- కర్ణాటక హైకోర్టుకు ఆర్‌సీబీ
- తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరాయి.
- తొక్కిసలాటకు దారితీసిన క్రౌడ్ మేనేజ్మెంట్‌లో తమ పాత్ర ఏమీ లేదని ఆర్‌సీఎస్ఎల్ తమ పిటిషన్

## చైనాలో అందగాళ్లకు డిమాండ్

కౌగలించుకుటంటే ఐదు నిమషాలకు రూ. 600

# టీడీపీలో కోవర్టుల కలకలం



*చాలా నియోజకవర్గాల్లో వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు టీడీపీలో చేరుతున్నారు. వీరి వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని.. టీడీపీలో చేరి.. టీడీపీ కార్యకర్తలుగా మారి.. టీడీపీ నేతలను హత్యలు చేస్తున్నారన్న ఆరోపణలు ఈ క్రమంలో పార్టీ నాయకత్వం చేరికలపై ఆంక్షలు విధించింది.*

**విజయవాడ**

తెలుగుదేశం పార్టీలో కోవర్టులు చేరుతున్నారన్న ప్రచారంతో ఆ పార్టీ అప్రమత్తమయింది. చాలా నియోజకవర్గాల్లో వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు టీడీపీలో చేరుతున్నారు. వీరి వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని.. టీడీపీలో చేరి.. టీడీపీ కార్యకర్తలుగా మారి.. టీడీపీ నేతలను హత్యలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. స్వయంగా చంద్రబాబు నాయుడు ఇటీవల టీడీపీ కార్యకర్తల హత్యల విషయంలో ఇదే జరిగిందని పార్టీ ప్లీనరీలో చెప్పారు. కోవర్టులు ఉన్నారని వారిని ఏరివేస్తానని హెచ్చరించారు. ఈ క్రమంలో పార్టీ నాయకత్వం చేరికలపై ఆంక్షలు విధించింది. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీల్లోకి పెద్ద ఎత్తున వలసలు వస్తాయి. ప్రతీ సారి ఇదే సమస్య ఉంటుంది. ఈ సారి మూడు పార్టీల కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచింది. వైసీపీ పూర్తి గా సమస్యల్లో పడటం,ద్వితీయ శ్రేణి నాయకులు తమ అవసరాల కోసం ఈ మూడు పార్టీల్లో ఒక దాంట్లో చేరేందుకు ప్రయత్నించడం కామన్ గా మారిపోయింది. జిల్లా స్థాయి నేతల చేరికల విషయంలో మూడు పార్టీలు కలిసి నిర్ణయం తీసుకుంటున్నాయని చెబుతున్నారు. అయితే కింది స్థాయి .. గ్రామ స్థాయి క్యాడర్ విషయంలో మాత్రం పార్టీ నేతలు స్వచ్ఛగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అయితే అలా చేరుతున్న వారిలో కోవర్టులు, నేరగాళ్లు ఉండటం ఆ పార్టీకి సమస్యగా మారింది. కోవర్టుల విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు స్పష్టమైన సమాచారం ఉండటంతో పలుమార్లు పార్టీ వేదికలపై సూటిగానే హెచ్చరికలు జారీ చేశారు. రాజకీయంగా అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన వారి అవకాశాలను కొట్టేయడానికి చాలా - మిగతా3లో

### నా మనవళ్లను, మనవరాళ్లను రాజకీయాల్లోకి తెచ్చి

# ముఖ్యమంత్రిని చేస్తా

- ముద్రగడ పద్మనాభం కుటుంబంలో బహిర్గతమైన విభేదాలు
- కూతురు క్రాంతి ఆరోపణలను ఖండించిన ముద్రగడ
- కుమారుడు గిరి వల్లే తను ఆరోగ్యంగా ఉన్నానని వెల్లడి
- గిరి రాజకీయ ఎదుగుదలను కొందరు ఓర్వలేకపోతున్నారని వ్యాఖ్య



**అమరావతి**

కాపు ఉద్యమ నేత, వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం కుటుంబంలో నెలకొన్న విభేదాలు తారస్థాయికి చేరాయి. ఆయన కుమార్తె క్రాంతి చేసిన ఆరోపణలపై ముద్రగడ తీవ్రంగా స్పందించారు. ఓ బహిరంగ లేఖ ద్వారా తన ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, కుమారుడు గిరి రాజకీయ భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమార్తె క్రాంతి జనసేన పార్టీలో చేరినప్పటి నుంచి తండ్రీకూతుళ్ల మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. ఇటీవల, తన తండ్రి ముద్రగడ పద్మనాభంను ఆయన కుమారుడు గిరి నిర్బంధించారని, క్యాన్సర్ చికిత్సకు కూడా ఆటంకం కలిగిస్తున్నారని క్రాంతి సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేశారు. తన తండ్రి సంరక్షణ తనకు ఎంతో అవసరమని ఆమె ఆవేదన వ్యక్తం - మిగతా3లో


## ఎస్‌జీటీ టీచర్ల బదిలీల ప్రక్రియలో మార్పులు

- టీచర్ల బదిలీలపై కీలక నిర్ణయం తీసుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఆన్‌లైన్ స్థానంలో మాన్యువల్ కౌన్సెలింగ్‌కు మంత్రి లోకేశ్ ఆమోదం
- టీడీపీ ఎమ్మెల్సీల నుంచి వచ్చిన విజ్ఞప్తికి సానుకూల స్పందన
- ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న మంత్రి



# 'మోదీ 3.0'కు 11 ఏళ్లు

**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'వికసిత్ భారత్‌కా అమృత్ కాల్' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రధానిగా 11 ఏళ్ల పాలనపై నరేంద్ర మోదీ సోమవారం ఎక్స్ వేదికగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సుపరిపాలన, అభివృద్ధిపై ఔఆం సర్కార్ దృష్టిపెట్టిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 11 ఏళ్లలో విభిన్న రంగాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్.. మా ఎన్డీఏ సూత్రం.. అదే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల సమగ్ర పురోగతిపై దృష్టి సారించామని తెలిపారు. సమష్టి విజయం పట్ల గర్విస్తున్నా.. వికసిత్ భారత్ నిర్మాణానికి ముందుకెళ్తున్నామని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ఛ11జవజీతీబూటూవలజీ హ్యాష్ ట్యాగ్ తో ట్వీట్ చేశారు.గత 11 సంవత్సరాలలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకం పేదల సంక్షేమాన్ని నిర్ధారించడంపై దృష్టి పెట్టిందని మోదీ పేర్కొన్నారు. ఉజ్వల లేదా ప్రధానమంత్రి ఆవాస్, ఆయుష్మాన్ భారత్ లేదా భారతీయ జనౌషధి లేదా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అయినా, ఈ పథకాలన్నీ దేశప్రజల ఆశలను



నెరవేర్చాయన్నారు. ఈ సమయంలో, పూర్తి అంకితభావం, సేవా స్ఫూర్తితో ప్రజల జీవితాలను సులభతరం చేయడానికి తాము అన్ని ప్రయత్నాలు చేసామని మోదీ తెలిపారు. గత పదకొండు సంవత్సరాలుగా అనేక సానుకూల మార్పులు వచ్చాయని.. ఇవి 'జీవన సౌలభ్యాన్ని' పెంచాయని మోదీ పేర్కొన్నారు. నమో యాప్ ఈ పరివర్తనాత్మక ప్రయాణంలో మిమ్మల్ని ఇంటరాక్టివ్ గేమ్‌లు, క్విజ్‌లు, సర్వేలు, సమాచారం, నిమగ్నం, స్ఫూర్తినిచ్చే ఇతర ఫార్మాట్‌ల ద్వారా వినూత్న పద్ధతిలో తీసుకెళుతుందని వివరించారు. సుపరిపాలన ? పరివర్తనపై స్పష్టమైన దృష్టి ని కేంద్రీకరించామని.. 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు.. సమిష్టి భాగస్వామ్యంతో, భారతదేశం విభిన్న రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని మోదీ పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన రైతు అనుకూల కార్యక్రమాలు ఎంతగానో ప్రభావం చూపుతున్నాయని, వ్యవసాయ సమాజానికి గౌరవం, శ్రేయస్సులో ఇది ఒక ముఖ్యమైన దశ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ ఫసల్ బీమా వంటి కీలక కార్యక్రమాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.. వీటిని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన చర్యలుగా అభివర్ణించారు. కనీస మద్దతు ధర (ఓఖ) నిరంతరం పెరుగుతుండటం వల్ల, దేశంలోని ఆహార ఉత్పత్తిదారులు తమ పంటలకు న్యాయమైన ధరలను పొందడమే కాకుండా, వారి ఆదాయంలో పెరుగుదలను కూడా అనుభవిస్తున్నారని ప్రధానమంత్రి తెలిపారు. దేశంలోని కష్టపడి పనిచేసే రైతులకు సేవ చేయడం తన ప్రభుత్వానికి లభించిన గౌరవమని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. గత 11 సంవత్సరాలను గుర్తుచేసుకుంటూ, ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు రైతుల శ్రేయస్సును పెంచడమే కాకుండా వ్యవసాయ రంగం మొత్తం పరివర్తనకు దోహదపడ్డాయని ఆయన అన్నారు. "రైతు సంక్షేమం కోసం మా ప్రయత్నాలు రాబోయే కాలంలో మరింత శక్తితో కొనసాగుతాయి" అని మోదీ అన్నారు.

# తొక్కిసలాట కేసులో మరో మలుపు

**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై ఐపీఎల్ టీమ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓనర్ రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్ ఈవెంట్ ఆర్గనైజర్ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లు కర్ణాటక హైకోర్టును సోమవారం నాడు ఆశ్రయించాయి. తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరాయి.





**గేట్లు తెరవడంలో ఆలస్యం..**

తొక్కిసలాటకు దారితీసిన క్రౌడ్ మేనేజ్మెంట్‌లో తమ పాత్ర ఏమీ లేదని ఆర్‌సీఎస్ఎల్ తమ పిటిషన్‌లో పేర్కొంది. విక్టరీ సెలబ్రేషన్స్‌కు పరిమితంగానే పాస్‌లు ఉన్నాయని, ఉచిత రిజిస్ట్రేషన్ పాసుల కోసం ముందుగానే రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందని సోషల్ మీడియా ద్వారా తాము చాలా స్పష్టమైన ప్రకటనలు చేసినట్టు తెలిపింది. స్టేడియం గేట్లు తెరవడంలో ఆలస్యం జరిగిందనీ ఆరోపించింది. షెడ్యూల్ ప్రకారం 1:45 గంటలకు గేట్లు తెరవాల్సి ఉండగా.. 3.00 గంటలకు తెరిచారని, దీంతో ఒక్కసారిగా జనం అక్కడకు చేరుకున్నారని తెలిపింది.

**పోలీసుల వైఫల్యమే..**

డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ మరో పిటిషన్‌లో పోలీసులు, రాష్ట్ర అధికారుల వైఫల్యమే తొక్కిసలాటకు కారణమని ఆరోపించింది. 3లక్షల మందికి పైగా ప్రజలు వచ్చినప్పుడు వారిని కంట్రోల్ చేయడంలో పోలీసులు, రాష్ట్ర అధికారులు విఫలమయ్యారని పేర్కొంది. తగినన్ని పోలీసు బలగాలను మోహరించకపోవడం, లాఠీచార్జ్ జరపడంతో ఈవెంట్‌కు హాజరయ్యేందుకు వచ్చిన వారు ఆందోళనకు గురయ్యారని, దీంతో స్టేడియం వెలుపల రోడ్లు, ఫుట్‌పాత్‌లపై తొక్కిసలాట జరిగిందని వివరించింది. ఎక్కువ మంది పోలీసులను విధానసభ వద్దే మోహరించి, స్టేడియం వద్ద తగినంత సిబ్బంది లేకుండా చేసినట్టు కూడా ఆరోపించింది. క్రమశిక్షణా చర్య నుంచి తప్పించుకునేందుకు కుబ్బన్ పార్క్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుమోటో ఫిర్యాదు చేసినట్టు డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ ఆరోపించింది. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా హడావిడిగా పక్షపాత వైఖరితో తమపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు తెలిపింది. జూన్ 6వ తేదీ ఉదయం ఎలాంటి విచారణ లేకుండానే కంపెనీకి చెందిన ఇద్దరు అధికారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. నేరుగా తమ తప్పిదం ఉన్నట్టు ఎలాంటి సాక్ష్యాలూ లేనందున తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని ఆర్‌సీఎస్ఎల్, డీఎన్ఏలు తమ పిటిషన్లలో హైకోర్టును కోరాయి.

# రైతులకు 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం!

**న్యూఢిల్లీ :** దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు.





కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు.రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు.ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది.2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

# చైనాలో అందగాళ్లకు డిమాండ్

**బీజింగ్ :** చైనాలో కొంత మంది యవతులు ఇప్పుడు ఆప్యాయంగా హగ్ చేసుకున్న వారికి డబ్బులు చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి, భావోద్వేగాలను కంట్రోల్చేసుకోవడానికి మృదువైన స్వభావం ఉన్న పురుషులు నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం రూ. 600 చెల్లిస్తున్నారు. మృదువైన స్వభావం ఉన్న పురుషులను మాన్ మమ్స్ అని పిలుస్తున్నారు. చైనాలో యువతులు "మాన్ మమ్స్" అని పిలిచే పురుషుల నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం సుమారు 50 యువాన్ లు చెల్లించడానికి సిద్ధపడుతున్నరు. యాభై యువాన్లు మన దేశంలో ఆరు వందలతో సమానం. ఈ "మాన్ మమ్స్" అనే పదం గతంలో జిమ్‌లో కసరత్తు చేసే బలిష్టమైన పురుషులకు వాడేవారు. ఇప్పుడు సౌమ్యత , ఓపిక వంటి సాంప్రదాయ స్త్రీ లక్షణాలతో బలాన్ని మిళితం చేసే పురుషులను ఉద్దేశించి ఉపయోగిస్తున్నారు. ఈ కౌగిలింతలు చాట్ యాప్‌ల ద్వారా ఏర్పాటు చేసే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా మాల్స్ లేదా సబ్వే స్టేషన్‌ల వంటి బహిరంగ ప్రదేశాలలో ఈ కౌగిలింతలు ఉంటాయి. ఒత్తిడితో కూడిన సమయాల్లో భావోద్వేగ ఉపశమనం అందిస్తున్నాయని చైనా మహిళల చెబుతున్నారు. ఒత్తిడితో ఉన్న ఒక విద్యార్థిని తన థీసిస్ ఒత్తిడిని తట్టుకోవడానికి ఫిట్‌గా ఉన్న "మాన్ మమ్" నుండి కౌగిలింత కోసం చెల్లించాలని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసింది. "సెకండరీ స్కూల్‌లో ఒకసారి కౌగిలించుకున్నప్పుడు సురక్షితంగా భావించాను. మనం సబ్వే స్టేషన్‌లో ఐదు నిమిషాలు కౌగిలించుకోవచ్చు." అని పోస్ట్ చేసింది. పోస్ట్ వైరల్ అయింది. అప్పటి నుంచి ఈ ట్రెండ్ ప్రారంభమయింది. . మహిళలు మర్యాద, ఓపిక, శారీరక రూపం, ఆకర్షణ ఆధారంగా "మాన్ మమ్స్"ను ఎంచుకుంటారు, సాధారణంగా ప్రైవేట్ చాట్‌ల ద్వారా మాట్లాడిన తర్వాత భేటీ అవుతారు. ఈ ట్రెండ్ ప్రధానంగా చైనా ప్రధాన నగరాల్లో కనిపిస్తోంది. కొందరు ఎత్తు, అథ్లెటిక్ శరీరం కలిగిన మహిళలను కూడా ఈ సేవల కోసం పరిగణనలోకి తీసుకుంటారని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తెలిపింది. ఎలాంటి అసభ్యత లేకుండా.. కేవలం ఆప్యాయంగా,ప్రేమగా కౌగలించుకోవాలనుకునేవారికే.. ఈ సర్వీస్ సంతృప్తికరంగా ఉంటుందని చెబుతున్నారు.

## కమల్ హాసన్ కు సుప్రీంలో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ :** థగ్ లైఫ్' సినిమాపై కర్ణాటకలో నిషేధం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. అయితే ఈ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతూ నటుడు కమల్ హాసన్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. కోర్టు ద్వారా కేసును పరిష్కరించడానికి ఆయన శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టులో విచారణలో ఉండగానే కమల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడ కూడా లోక నాయకుడికి ఎదురుదెబ్బ తగిలింది. పిటిషన్ పై సోమవారం (జూన్ 09) విచారణ జరిపిన భారత అత్యున్నత న్యాయస్థానం ఇప్పుడీ పిటిషన్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేమని, హైకోర్టు తీర్పు చెప్పే వరకు వేచి ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా 'కన్నడ తమిళం నుంచి పుట్టింది' అని కమల్ హాసన్ చేసిన ప్రకటనపై కన్నడిగులు తీవ్రంగా మండిపడుతున్నారు. దీని కారణంగా, ఆయన నటించిన 'థగ్ లైఫ్' సినిమాను కర్ణాటకలో విడుదల చేయకూడదని నిర్ణయించారు. అయితే దీనిపై కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు కమల్. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు సినిమాను విడుదల చేయడం అసాధ్యమని పేర్కొంది. కన్నడ ప్రజలు క్షమాపణ చెబితేనే సమస్య పరిష్కారం అవుతుందని కోర్టు పరోక్షంగా సూచించింది. ప్రస్తుతం ఈ పిటిషన్ జూన్ 10న విచారణకు రానుంది. అయితే అంతకు ముందు కమల్ హాసన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు అక్కడ కూడా కమల్ కు ఎదురుదెబ్బ తగిలింది."కర్ణాటకలో థగ్ లైఫ్ కు వ్యతిరేకంగా బెదిరింపులు వస్తున్నాయి. ఈ సినిమాను ప్రదర్శించడానికి అనుమతి లేదు" అని ఆ బృందం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ ను విచారించడానికి జస్టిస్ పికె మిశ్రా నిరాకరించారు. పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించాలని ఆదేశించారు.'థగ్ లైఫ్' చిత్రానికి మణిరత్నం దర్శకత్వం వహించారు. కమల్ హాసన్, శింబు, త్రిష, అభిరామి తదితరులు ఈ చిత్రంలో నటించారు. ఇటీవలే పాన్ ఇండియా స్థాయిలో రిలీజైన ఈ చిత్రం అభిమానుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. నాలుగు రోజుల్లో ఈ చిత్రం కేవలం రూ. 36 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగింది.

## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వర్తమానం గురించి మాట్లాడటం మానేసి.. 2047 గురించి కలలు కంటోందని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలోని ఠానే జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై రాహుల్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. మోదీ సర్కార్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో.. ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోందన్నారు. రైలు నుంచి కింద పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. భారతీయ రైల్వేలను కోట్లాది మంది ప్రజల జీవితాలకు వెన్నెముకగా అభివర్ణించిన రాహుల్ గాంధీ.. కానీ, ఆ సంస్థ ఈ రోజు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ పాలనలో జవాబుదారీతనం లేదు.. మార్పు లేదు.. కేవలం ప్రచారమే ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2025 గురించి మాట్లాడటం మానేసి 2047 కోసం కలలు కంటోందన్నారు. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలను చూసేదెవరు? అని ప్రశ్నించారు. రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఠానే జిల్లాలోని ముంబ్రా, దివా స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి పలువురు ప్రయాణికులు జారిపడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. పలువువురికి గాయాలైన విషయం తెలిసిందే.

## 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగం

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్
(సదరన్ రీజియన్), చెన్నై
సంక్షిప్త ప్రకటన
విషయం: సెలక్షన్ పోస్టులు, 2025 కింద వివిధ పోస్టులకు నియామకం.
స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (SSC) భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలు/సంస్థలకు 2423 ఖాళీలతో (తాత్కాలికంగా) 365 కేటగిరీల పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBE) మోడ్‌లో **Phase XIII/2025/ Selection Posts** ఎంపిక పోస్టుల ద్వారా నియామకాలను నిర్వహిస్తుంది. అర్హత ప్రమాణాలు, నిబంధనలు & షరతులు మరియు దరఖాస్తు ఫార్మాట్ మొదలైన వాటితో పాటు వివరణాత్మక ప్రకటన కమిషన్ వెబ్‌సైట్ **ssc.gov.in** మరియు దక్షిణ ప్రాంతీయ కార్యాలయ వెబ్‌సైట్ **sscsr.gov.in**లో అందుబాటులో ఉంది.
2. పైన పేర్కొన్న ప్రకటనలో చెన్నైలోని SSC (దక్షిణ ప్రాంతం)కి సంబంధించి 138 ఖాళీలతో 38 కేటగిరీల పోస్టులు ఉన్నాయి. ఇందులో 20 గ్రాడ్యుయేట్ స్థాయి, 06 హయ్యర్ సెకండరీ స్థాయి మరియు 12 మెట్రిక్ స్థాయి పోస్టులు ఉన్నాయి.
3. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్‌కు అర్హత ఉన్న SC/ST/ESM/PwD (OH/HHNH/ఇతర) వర్గాల అభ్యర్థులకు మరియు మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది.
4. అర్హత కలిగిన అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్ ssc.gov.in ద్వారా 02.06.2025 నుండి 23.06.2025 వరకు (రాత్రి 23:00 గంటల వరకు) ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పరీక్ష తాత్కాలికంగా జూలై 24 నుండి ఆగస్టు 04, 2025 వరకు జరగనుంది.
రీజినల్ డైరెక్టర్
cbs 32203/11/0001/2526 ఎస్ఎస్‌సి(ఎస్ఆర్), చెన్నై

# రెండు నెలల్లో సేవలన్నీ వాట్సప్‌లో

-మొదటిపేజీ తరువాయి

దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుంది” అని చంద్రబాబు అన్నారు.

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వర్ణాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు.



రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధమైనట్లు చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. మరోవైపు జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు.

నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు. 1,307 కి.మీ పొడవైన అత్యంత రద్దీ కలిగిన 18 రహదారుల డీపీఆర్ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన 8,893 కి.మీ.పొడవైన 242 రహదారుల ఫ్రీ విజబిలిటీ అధ్యయనాన్ని రెండు విడతల్లో చేపట్టాట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం సూచనల మేరకు అదనంగా యలమంచిలి - గాజువాక, గాజులమండ్యం - శ్రీసిటీ రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి జరుగనుంది.

# నాలుగేళ్ల ముందే అలెర్ట్... బ్యాడ్ నేమ్ తెచ్చుకుంటున్న ఎమ్మెల్యేలపై గురి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు నాలుగేళ్లకు ముందే అలెర్ట్ అయినట్లు కనిపిస్తుంది. ఎమ్మెల్యేల పనితీరును గమనించకపోతే అసలుకే ఎసరు వస్తుందని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. గత ఎన్నికల్లో కూటమి హవాలో 164 స్థానాల్లో సూపర్ డూపర్ విక్టరీ సాధించినప్పటికీ గత ఏడాదిగా కూటమి పార్టీల నేతల మధ్య సయోధ్య లేకపోవడంతో, కిందిస్థాయిలో ఆశావహులు ఎక్కువగా ఉండటంతో పాటు విభేదాలు మరింతగా ముదిరి వీధిన పడుతుండటంతో మూడు పార్టీలకు తలనొప్పిగా తయారయింది. అన్ని చోట్ల ఆధిపత్య పోరు కనిపిస్తుంది. ఇక ఎమ్మెల్యేల పనితీరు కూడా అంత ఆశాజనకంగా లేదని అందుతున్న నివేదికలను బట్టి తెలుస్తోంది ప్రధానంగా ఈసారి ఎన్నికల్లో అత్యధికంగా 88 మంది వరకూ మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలతోనే సమస్య తలెత్తుతోంది. సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల ఈ సమస్య పెద్దగా కనిపించడం లేదు. వారిపై పెద్దగా ఆరోపణలు కూడా రావడం లేదు. ఎందుకంటే వారి అనుభవంతో అనేక విషయాలను బయటకు రాకుండానే సహజంగా జాగ్రత్త పడుతున్నారు. కానీ కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు మాత్రం నేరుగా రంగంలోకి దిగి బ్యాడ్ నేమ్ ను కొని తెచ్చుకుంటున్నారు. ఇసుక తరలింపు, మద్యం షాపుల వేలంపాటలు, బార్లను కొనసాగించడం, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో తలదూర్చడం వంటి విషయాల్లో కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేల పేర్లు జనం నోళ్లతో నానుతున్నాయి.. ఒకవైపు సంక్షేమ పథకాలు అందలేదని జనంలో అసంతృప్తి ఉన్న నేపథ్యంలో మరొకవైపు అవినీతిని ఎమ్మెల్యేలే దగ్గరుండి ప్రోత్సహిస్తుండటం కూడా ప్రజల్లో పలచనకు కారణమయింది. ఇలాగే ఉపేక్షిస్తే వచ్చే ఎన్నికల్లో దారుణమైన ఫలితాలు చూడాల్సి వస్తుందని చంద్రబాబు తన అనుభవంతో ముందే గుర్తించారు. తాము పరిపాలనలో ఎన్ని సంస్కరణలు, ఎన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలు సక్రమంగా లేకపోతే అసలుకే మోసం వస్తుందని భావించిన చంద్రబాబు నాయుడు నాలుగేళ్ల ముందే అప్రమత్తమయ్యారు. అందుకే ఎమ్మెల్యేలను గాడిలో పెట్టేందుకు తన వంతుగా ఆయన ప్రయత్నాలను ప్రారంబిస్తున్నట్లు కనపడుతుంది. ఇందులో భాగంగానే చంద్రబాబు నాయుడు మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు , కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి.. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది తన ఆలోచన అని నేరుగా చెప్పేశారు. ప్రజలు అన్నీ గమనిస్తారని, జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఇబ్బందులు పడతారని చంద్రబాబు గట్టిగానే హెచ్చరించినట్లు తెలిసింది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు,



నివేదికలు తెప్పించుకునేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు. అంతేకాదు తాను మంచి చేస్తే అభినందిస్తానని, తప్పు చేస్తే దూరం పెడతానని కూడా చెప్పారు. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహించేందుకు కూడా చంద్రబాబు సిద్ధమవుతుండటం చూస్తుంటే కూటమికి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని చంద్రబాబుకు కూడా అర్థమయినట్లే కనిపిస్తుంది.

తలనొప్పిగా మారిన సవిత

మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు. అదృష్టం బాగుండి చంద్రబాబు కేబినెట్ లో మంత్రి అయి కూర్చున్నారు. దీంతో మంత్రి సవితకు ఏమీ అర్థం కావడం లేదు. కనీసం అధికారులను గౌరవించడం కూడా తెలయకుండా మంత్రులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఫస్ట్ టైమ్ గా ఎన్నికై అదేదో తమ వల్లనే గెలిచామన్న భావనలో విర్రవీగుతుండటంతోనే ఈ సమస్య తలెత్తుతుంది. మంత్రులలో కొందరు అందులోనూ తొలిసారి మంత్రి అయిన వారు చంద్రబాబు నాయుడుతో పాటు పార్టీకి కూడా తలనొప్పులుగా మారుతున్నారు. గతంలో కడప జిల్లాకు చెందిన మంత్రి మడింపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి పోలీసు అధికారిపైనే జులుం ప్రదర్శించారు. దీంతో చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఆ దెబ్బకు మడింపల్లి రాంప్రసాద్ రెడ్డితో పాటు ఆయన సతీమణి కూడా క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. మంత్రులు అప్పనంగా వచ్చిన పదవులను అనుభవించడంలో తమ దర్పాన్ని ప్రదర్శించడానికే ఇలా చేస్తున్నారా? లేక అతి విశ్వాసంతో ఈ పనులు చేస్తున్నారా? అన్నది తేలకుండా ఉంది. అయితే వీరి వ్యవహార శైలి మాత్రం మొత్తం కూటమి ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఎవరిని కట్టడి చేయలేని పరిస్థితి. తమకు అప్పగించిన శాఖల్లో పట్టు పెంచుకుని, ప్రజలకు సేవలందించాల్సిన అమాత్యులు అనవసర వివాదాల్లో కూరుకుని కూటమిని ఇబ్బందులు పాలు చేస్తున్నారు. ఎన్ని సార్లు చెప్పినా వీరి పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదు. తాజాగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కూడా చంద్రబాబు సర్కార్ కు తలనొప్పులు తెచ్చేలా వ్యవహరించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. పెనుకొండ టిక్కెట్ తెచ్చుకోవడమే అదృష్టం. ఆపైన ఎమ్మెల్యే కావడం మరొక లక్కు. అదీ చాలక ఏకంగా మంత్రి పదవి వరించింది. అణిగి మణిగి ఉండాల్సిన మంత్రి సవిత మాత్రం రెచ్చిపోతున్నారు. అదీ అధికారులపైన మంత్రి సవిత దురుసు ప్రవర్తన సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పెనుకొండ తహాశీల్దార్ శ్రీధర్ ఇచ్చిన బోకేను మంత్రి సవిత విసిరేసిన వీడియో వైరల్ గా మారింది. సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ సమక్షంలో ఘటన జరిగింది. ఈ నెల ఒకటో తేదీన రేషన్ బియ్యం పంపిణీ సందర్భంగా ఈ ఘటన జరగడంతో మంత్రి సవిత తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## పంటి కింద నలుసుగా వర్మ..

**కాకినాడ :** పిఠాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేనల మధ్య విభేదాలు రోజురోజుకు ముదురుతున్నాయి. అక్కడ టీడీపీ నేతలకు, జనసేన నేతలకు మధ్య పొసగడం లేదు. పవన్ కల్యాణ్ మాజీ ఎమ్మెల్యే వర్మ కు ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ అక్కడ ఉన్న జనసేన ఇన్ ఛార్జులతో పాటు కార్యకర్తలు టీడీపీ నేతలు లెక్క చేయడం లేదు. కనీసం ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా ఆహ్వానాలు ఉండటం లేదు. దీంతో జనసేన నేతల పర్యటనల్లో టీడీపీ నేతలు జై వర్మ.. జై జై టీడీపీ అన్న నినాదాలు పెద్దయెత్తున వినిపిస్తున్నాయి. నాగబాబు పర్యటించినప్పుడు కూడా ఇవే నినాదాలు వినిపించాయి. అయితే జనసేన లోకల్ లీడర్స్ మాత్రం పట్టించుకోవడం లేదు. మరొకవైపు మాజీ ఎమ్మెల్యే వర్మ కూడా ఇక లాభం లేదనుకున్నాడో ఏమో రివర్స్ అటాక్ కు రెడీ అయినట్లు కనపడుతుంది. ఇటు కూటమి ధర్మానికి తూట్లు పడకుండానే, జనసేన నేతలను ఇరుకునపడేలా ఆయన చేస్తున్న కామెంట్స్ వైరల్ గా మారుతున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలో ఇసుక దోపిడీ కొనసాగుతుందని తెలిపారు. ఇసుక మాఫియా పిఠాపురం నియోజకవర్గంలో రాజ్యమేలుతుందని, రాత్రి వేళ రెండు వందల లారీల ఇసుకను తరలిస్తున్నారని కూడా వర్మ వ్యాఖ్యానించడం విశేషం. పోలీసులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని, పోలీసులకు కూడా భారీగానే ముడుపులు ముడుతున్నట్లు అనిపిస్తుందని వర్మ అనడం మరింత ఇబ్బంది పెట్టేలా ఉంది ఉప ముఖ్యమంత్రిగా అందరికీ ఆదర్శంగా ఉందామనుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని మిత్ర పక్షానికి చెందిన నాయకుడు విమర్శలు చేస్తుంటే పవన్ పరువు పోవడమే కాకుండా, పిఠాపురంలో ఏదో జరుగుతుందని అందరికీ అర్థమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమంలో కూడా వర్మకు టీడీపీ నాయకత్వం ప్రాధాన్యత ఇవ్వడం కనిపించింది. దీంతో మహానాడు తర్వాత ఈ వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే పవన్ కల్యాణ్ పేరు ప్రస్తావించకపోయినా, ఆయన ఇమేజ్ ను డ్యామేజీ చేయాలన్న భావన వర్మలో ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వర్మ మామూలుగా చేసిన వ్యాఖ్యలుగా దీనిని చూడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వర్మ సీనియర్ నేత. ఆయన ఏం మాట్లాడితే దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో అందరికీ తెలుస్తుంది. కానీ గతంలో నాగబాబు జనసేన

## పోలవరం డి వాల్‌పై ఆ వార్తలు అవాస్తవం

రాజమహేంద్రవరం: పోలవరం ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించి పనులు చేస్తుంటే వైకాపా కరపత్రికలో అబద్ధాలు ప్రచురిస్తున్నారంటూ ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. నాడు నిర్లక్ష్యంతో పోలవరం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు. రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలవరంలో జరుగుతున్న పనుల్లో పురోగతిని వివరించారు. ఇప్పటికే అంతర్జాతీయ నిపుణులు 4 సార్లు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారని చెప్పారు.

“పోలవరం డయాఫ్రం వాల్ (డి వాల్) మందం తగ్గించి నిర్మిస్తున్నారంటూ సాక్షిలో రాసిన రాతలు అవాస్తవం. 100 మీటర్ల లోతులో నిర్మించేటప్పుడు కొద్దిగా వ్యత్యాసం ఉంటుంది. ఇది డిజైన్‌లో కూడా అనుమతి ఇచ్చిందే. ఏ ప్యానల్ అయినా 1.5 మీటర్ల మందంతోనే ఉంటుంది. డిజైన్‌కు విరుద్ధంగా ఉందంటూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఉష్ణోగ్రత విషయంలోనూ ఐఐటీ తిరుపతి సూచనలను పాటిస్తున్నాం. 2022, 2023లో మేఘాకు ఇచ్చిన ధరల ప్రకారమే పనులు చేయడానికి అనుమతి ఇచ్చాం. గతంలో జగన్ చేసిన తప్పిదం మేం చేయకూడదనే, పనుల్లో జాప్యం జరగకూడదనే మేఘాకే డి వాల్ పనులు అప్పగించాం. పూర్తకాదనుకున్న ప్రాజెక్టు పూర్తవుతుందనే వైకాపా నేతలు అక్కసు వెల్లగక్కుతున్నారు” అని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు.

## యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు

**హైదరాబాద్:** సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో ఆయన్ను అరెస్టు చేశారు. హైదరాబాద్ జర్నలిస్టు కాలనీలోని ఆయన ఇంటికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ఏపీకి తీసుకువెళ్తున్నారు. కొమ్మినేనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సాక్షి టీవీ ఛానెల్‌లో చర్చ సందర్భంగా అసభ్య వ్యాఖ్యల అంశంలో రాజధాని రైతులు, మహిళలు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అమరావతిలో ఉన్న తాడికొండ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలోని దళిత మహిళలను అవమానించారన్న ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద కేసు నమోదైనట్లు తెలుస్తోంది. కొమ్మినేనితోపాటు జర్నలిస్ట్ కృష్ణంరాజు, సాక్షి యాజమాన్యంపైనా కేసు నమోదు చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ అయోధ్యనగర్ కాలనీలోని ఇంటికి తాళం వేసి కృష్ణం రాజు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన్ను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు.

## ఎస్‌జీటీ టీచర్ల బదిలీల ప్రక్రియలో మార్పులు

రాష్ట్రంలోని సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ) బదిలీల ప్రక్రియలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఈ బదిలీల కోసం ఇప్పటివరకు అనుసరిస్తున్న ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానానికి బదులుగా, మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు గత కొంతకాలంగా ఎస్‌జీటీ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఆన్‌లైన్‌లో జరుగుతుండగా, దీనివల్ల ఉపాధ్యాయులు పలు సాంకేతిక, ఇతరత్రా సమస్యలు ఎదుర్కొంటున్నారని పలు ఉపాధ్యాయ సంఘాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహిస్తే పారదర్శకత ఉంటుందని, తమకు న్యాయం జరుగుతుందని వారు విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు కూడా మంత్రి నారా లోకేశ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్ విధానంలోని లోపాలను వివరిస్తూ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాన్యువల్ కౌన్సెలింగ్‌కు అనుమతించాలని వారు కోరారు. ఉపాధ్యాయ సంఘాలు మరియు ఎమ్మెల్సీల నుంచి వచ్చిన అభ్యర్థనలను, ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను సమగ్రంగా పరిశీలించిన మంత్రి లోకేశ్, ఎస్‌జీటీల బదిలీలను మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారానే చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ఉపాధ్యాయ వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదలయ్యే అవకాశం ఉంది.

## నా మనవళ్లను, మనవరాళ్లను రాజకీయాల్లోకి తెచ్చి ముఖ్యమంత్రిని చేస్తా

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ఈ ఆరోపణలపై ముద్రగడ పద్మనాభం తీవ్రంగా స్పందించారు. కుమార్తె పేరును కూడా ప్రస్తావించడానికి ఇష్టపడని ఆయన, ఓ బహిరంగ లేఖ విడుదల చేశారు. అందులో, తన కుమార్తె చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని కొట్టిపారేశారు. “ఒక కుటుంబం నా కుటుంబంపై కుట్రలు పన్నుతోంది” అని ఆయన మండిపడ్డారు. తన చిన్న కుమారుడు గిరి వల్లే తాను ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నానని, అతని సంరక్షణలోనే ఉన్నానని స్పష్టం చేశారు. “మా అబ్బాయి గిరి ఎదుగుదల గురించి నిత్యం ఏడుస్తూనే ఉంటున్నారు. ఓర్వలేకపోతున్నారు, రగిలిపోతున్నారు. వాళ్లకు వచ్చే పోయే కాలం ఏంటో తెలియదు. నా కొడుకు రాజకీయంగా పైకి వస్తే తప్పేంటి? మేమేమైనా వారిని డబ్బులు అడిగామా? వారి సాయం కోరామా? ఏమీ లేదే, వాళ్లకు సంబంధం ఏంటి?” అని ముద్రగడ ప్రశ్నించారు. కొందరు తన కుమారుడి రాజకీయ ఎదుగుదలను చూసి తట్టుకోలేకపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా, “నా మనవళ్లను, మనవరాళ్లను కూడా రాజకీయాల్లోకి దింపుతాను. వాళ్లను ముఖ్యమంత్రి స్థాయికి తీసుకెళతాను” అని ముద్రగడ సంచలన ప్రకటన చేశారు. తన కుమారుడికి, వియ్యంకుడికి, తనకు మధ్య విభేదాలు సృష్టించాలనే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. “నా కొడుక్కి నాకు మనస్పర్థలు పెంచి దూరం చేస్తే, వాళ్ల గడప తొక్కుతానని అనుకుంటున్నారు. ఈ జన్మకే కాదు, ఎన్ని జన్మలెత్తినా వాళ్ల గుమ్మం ఎక్కను” అని ఆయన తీవ్ర స్వరంతో తేల్చిచెప్పారు.

## టీడీపీలో కోవర్టుల కలకలం

-మొదటిపేజీ తరువాయి

మంది చేరుతున్నారని అనుమానిస్తున్నారు. చంద్రబాబు నేరుగా హెచ్చరించినా కోవర్టుల చేరికలు ఆగకపోవడంతో అధికారికంగా సమాచారం పంపినట్లుగా చెబుతున్నారు. ఇక ముందు నుంచి ఎవరూ టీడీపీలో చేరాలన్నా పార్టీ హైకమాండ్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఆ ఎన్నికల్లో అవకాశాల కోసం చాలా మంది ఇతర పార్టీల నేతలు టీడీపీలోకి వస్తున్నారు. మాచర్లలో జరిగిన టీడీపీ నేతల జంట హత్యల వెనుక ఇలా అవకాశాల కోసం వచ్చిన వారే ఉన్నారని.. వారు తమ అవకాశాలను మెరుగుపర్చుకోవడానికి టీడీపీలో ఉన్న వారిని హత్య చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. వారు అంతకు ముందు వైసీపీలో ఉండేవారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం.. చేరికలు ఆపేయడమేనని నర్ణయానికి వచ్చారు.

### ఒకటి, రెండు సార్లు ఆలోచించుకోవాలి

టిడిపిలో చేరాలనుకునే వారికి షరతులు వర్తిస్తాయి అంటోంది ఆ పార్టీ హై కమాండ్. చేరికల విషయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.’ టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశానుసారం ఇతర పార్టీ నాయకులను టిడిపిలోకి జాయిన్ చేసుకునే ముందు తప్పనిసరిగా వారి గురించి కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి. వారి గురించి పూర్తిగా కేంద్ర కార్యాలయం విచారణ చేసిన తర్వాత పార్టీ అనుమతితో వారిని ఆహ్వానించాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు అందరూ గమనించగలరు’ అంటూ మంగళగిరి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల తెలుగుదేశం పార్టీలో జరిగిన పరిణామాల దృష్ట్యా హై కమాండ్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోందిగత మాదిరిగా పార్టీలో చేరాలనుకునే వారికి చేర్చుకుంటామంటే కుదరదు. కచ్చితంగా కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. అక్కడ నుంచి అనుమతి వచ్చిన తర్వాతే టిడిపిలో చేరికలు ఉంటాయని స్పష్టత ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతలు అధికార పార్టీలోకి వచ్చారు. అయితే వీరిలో కొందరు కోవర్టులు ఉన్నారని సీఎం చంద్రబాబు స్వయంగా కడప మహానాడు వేదికగా కామెంట్ చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇస్తామన్నారు. కొవ్వొత్తులను పార్టీలోకి పంపాలనుకుంటే ఆటలు సాగవని.. వలస పక్షులు వస్తాయి.. పోతాయి అంటూ కామెంట్స్ చేశారు. కొవ్వొత్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.

# సంపాదకీయం

## చుట్టుముడుతున్న యుద్ధాగ్ని జ్వాలలు

రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్‌ను హెచ్చరించినట్లుగానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుట్నిక్ మాటలు డొనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్‌ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరుతనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బందిపెట్టాలని చూసిన ట్రంప్‌కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్- రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్- అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా, పాక్, బ్రిటన్‌లకు వెన్నులో వణుకు పుట్టించాయి.ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్‌లో మారణహోమం సృష్టిస్తున్న పాక్‌ను మందలించకుండా భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్‌ను ఎదిరించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్‌పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పిఒకె నిస్తేజంగా మారిపోయింది. పిఒకె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య, ఉపాధి అవకాశాలు లేవు. భారత్‌లోని జమ్మూ కశ్మీర్ ఇందుకు విరుద్ధం.కశ్మీర్ ప్రజలు టూరిజంతో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరంగా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కశ్మీర్‌లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పిఒకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండబద్దలు గొట్టినట్టు చెప్పారు. పిఒకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్‌కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా- ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్‌ను జెలెన్‌స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంబికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్‌ను చేపట్టి రష్యాను భయపడేలా చేసింది.రష్యాలోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్టమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్‌కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహావిలయాన్ని ఊహించగలమా?రష్యా కూడా ఉక్రెయిన్‌కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్టు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం. రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం, ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడి చేసి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణంలోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. భారత్ -రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేకపోతున్నది. భారత దేశానికి అంతర్జాతీయంగా అన్నివిధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు అన్ని విధాలా సాయంచేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్‌కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్‌ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది. ఆసియా, ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది.15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌లో రష్యా ఒక కీలకమైన దేశం. సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన రష్యా ఈనాటికీ మిగిలిన ప్రాంతాల కంటే అత్యధిక ఆయుధ, సైనిక బలగం గల దేశం. అప్పటి సోవియట్ యూనియన్ మాదిరిగా రష్యా కూడా ఒక అగ్రరాజ్యం. ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణంగల దేశంగా మైదానాలతో, వ్యవసాయ భూములతో, సహజ వనరులతో తులతూగుతున్న రష్యా అంటే ఈనాటికీ కొన్ని దేశాలకు గిట్టదు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు రష్యాకు బద్ధశత్రువులు. ఇటీవల కాలంలో రష్యాపట్ల స్నేహ వైఖరిని ప్రదర్శించినట్లు నటించిన ట్రంప్ తన దుర్బుద్ధిని చాటుకున్నారు. రష్యా కు భారత్ మరింత సన్నిహితంగా మెలగడం అమెరికాకు నచ్చడంలేదు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ట్రంప్ అధికారంలోకి రావడానికి కృషి చేసారు. ఎన్నికల తర్వాత అక్రమ వలసదారుల పేరుతో భారతీయులకు సంకెళ్ళు వేసి, యుద్ధ విమానాల్లో వారిని భారత్‌కు పంపించి, ఘోరంగా అవమానించాడు. భారత్‌ను ప్రశంసిస్తూ, మోడీ తన మిత్రుడంటూనే అమెరికా అధ్యక్షుడయ్యాక ట్రంప్ భారత్‌కు వెన్నుపోటు పొడిచాడు. ట్రంప్ చేష్టలను తట్టుకోలేక అతని ఆప్తమిత్రుడైన ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌ను అభిశంసించి, గద్దె దించాలని, జెడి వాన్స్‌ను అధ్యక్ష స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించడం గమనార్హం. భారత్ విషయంలో కూడా ట్రంప్ ధోరణి సముచితంగా లేదు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా భారత్ తన సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నది. ఈ క్రమంలో రష్యా భారత్‌కు అన్ని విధాలా అండగా ఉంటున్నది. చైనా, పాకిస్తాన్, అజర్ బైజాన్, బంగ్లాదేశ్, టర్కీ వంటి దేశాలు భారత్‌పట్ల అకారణ విద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఒకప్పుడు ఇండో- చీనీ భాయ్‌భాయ్ అంటూనే 1962లో భారత్‌తో యుద్ధానికి తలపడి, భారత్ భూభాగాలను ఆక్రమించి చైనా నమ్మకద్రోహం చేసింది. టిబెట్ బౌద్ధ గురువు దలైలామాకు భారత్ ఆశ్రయమివ్వడమనే అంశంతో చైనా భారత్‌తో యుద్ధానికి దిగిందనే వాదనలో పసలేదు. భారత్ లోని ఈశాన్య ప్రాంతాన్ని తమ అధీనం లోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా నాడు చైనా యుద్ధం చేసింది. చికెన్ నెక్‌గా పిలవబడుతున్న సిలిగురి కారిడార్‌ను వివాదాస్పదం చేసి ఈశాన్య భారతాన్ని మింగేయడానికి డ్రాగన్ దేశం విస్తృతంగా ప్రయత్నిస్తున్నది. భారత భూభాగాలను తమవిగా పేర్లు మార్చుకుంటూ భౌగోళిక పటాలను సృష్టిస్తున్నది. పాక్‌తో అంటకాగుతూ భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తున్నది.ఇక పాకిస్తాన్ విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదు. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పటికీ, భారత్‌ను ఇంకా ఉగ్రవాదంతో ఇబ్బందులకు గురిచేస్తున్నది. భారత్‌లో కశ్మీర్ విలీనం రాజా హరిసింగ్ నేతృత్వంలో చట్టబద్ధంగా జరిగినా కశ్మీర్‌లోని కొంత భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. అదే పాక్ ఆక్రమిత కశ్మీర్.

## పలు ప్రత్యేకతల సమాహారం

# దుగ్గిరాల జీవనయానం



తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది.1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు.నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "ఘ్ట్రవ వీఱతీతీశీతీ శీట +వర్‌బతీవ," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది.1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు.తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామ లింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్న దానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు. ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

# 'ప్రతిజ్ఞ' రూపకర్త పైడిమర్రి



మనదేశంలో ఉదయం దాదాపు ప్రతి పాఠశాలలో ప్రార్ధనా సమయంలో ఇంగ్లీష్ లోనో, తెలుగు లోనో, ఇతర భాషలలోనో తప్పనిసరిగా పిల్లలు చదివే "భారత దేశం నా మాతృభూమి, భారతీయు లందరూ నా సహోదరులు.." అనే "ప్రతిజ్ఞ" (ప్లెడ్జ్) రాసిన గొప్ప జాతీయ భావాలు కలిగిన రచయిత మాత్రం చాలా మందికి తెలియదు. ప్రతి రోజు విద్యార్థులు పాఠశాల దిన చర్యను ప్రారంభించే ముందు వందే మాతరం, జనగణమన జాతీయ గీతాలతో పాటు 'భారతదేశము నా మాతృభూమి..' అనే ప్రతిజ్ఞను సామూహికంగా చేసే విషయం నిత్య అనుసరణీయమే. వందేమాతరం రాసింది బంకించంద్ర ఛటర్జీ, జనగణమన రాసింది రవీంద్రనాథ్ ఠాగూర్ అని, సారే జహాసే అచ్ఛా రాసింది మహమ్మద్ ఇక్బాల్ అని పిల్లలను అడిగితే సమాధానం చెప్తారు. పాఠశాల క్విజ్ పోటీలలో తప్పక వేసే ప్రశ్నలు ఇవి. కానీ ప్రతిజ్ఞ రచయిత గురించి పుస్తకాలలో లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియపరచకుండా ఉంచడమే బాధాకరం. తెలంగాణలోని నల్గొండ సమీపంలోని అన్నెపర్తిలో పుట్టడమే ఆయన చేసుకున్న పాపమో, లేక ఈ తెలంగాణ గడ్డకు కలిగిన శాపమో? నాటి పాలకుల పక్షపాత వైఖరియో తెలియదు కాని...జాతీయ భావం ప్రేరేపించే ప్రతిజ్ఞ యాభై ఏళ్లకు పైబడి పాఠ్య పుస్తకాల్లో ముద్రితమై కనిపిస్తున్నా అది రాసిన రచయిత పేరు దశాబ్దాలుగా ఎక్కడా ప్రస్తావించక పోవడం బాధాకరం. తెలుగుతో పాటు సంస్కృతం, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, గుజరాతీ, మరాఠీ.. తొమ్మిది భాషల్లోకి అనువాదమై, ఆరు దశాబ్దాల కిందటి నుంచే పాఠ్య పుస్తకాల్లో ప్రచురించిన ఈ ప్రతిజ్ఞను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే గుర్తించడం గమనార్హం. కారణం ఈ ప్రతిజ్ఞను రాసింది తెలంగాణ వాసి కావడమే. ఆయనే నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన తెలుగు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు. వెంకట సుబ్బారావు (1916 జూన్ 10 – 1988 ఆగష్టు 13) 1916, జూన్ 10న పైడిమర్రి వెంకట రామయ్య, రాంబాయమ్మ దంపతులకు నల్లగొండ కేంద్రానికి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండ లోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు. హైదరాబాద్ రాష్ట్రం లోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన జమిందారీ, భూస్వామ్య వెట్టిచాకిరీని నిరసిస్తూ ఎన్నోకథలు రాశారు. ఆయన తన 18వ ఏటనే కాలభైరవుడు (1936) పేరున చిన్న నవల రాశారు. దేవదత్తుడు, తులసీదాసు, త్యాగరాజు మొదలైన పద్య కావ్యాలు, బ్రహ్మ చర్యము, గృహస్థ జీవితము, స్త్రీ ధర్మము, ఫిరదౌసి, తార, శ్రీమతి అనే నాటకాలు రాశారు. సింగపురీ నృకేసరీ శతకం, బాల రామాయణం మొదలైన రచనలు, అనేక అనువాద రచనలు కూడా చేశారు. గోలకొండ, సుజాత, ఆంధ్రపత్రిక, భారతి, నవజీవన్, ఆనందవాణి పత్రికలలో అయన రచనలు ప్రచురితమైనాయి. ఆయన పద్యాలు గోలకొండ కవుల సంచికలోను, కథలు ఉషస్సు కథా సంకలనం, తెలంగాణ తొలితరం కథలులో 'నౌకరి' కథ వచ్చింది. 1945లోనే ఉషస్సు కథల సంపుటిని వెలువరించారు. 1945–46 లలో నల్లగొండలో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు సభలలో ప్రముఖ పాత్ర వహించారు. పదవీ విరమణ తర్వాత సర్వేలు గురుకుల పాఠశాలలో కొంతకాలం స్వచ్ఛందంగా పనిచేశారు. 1962 చైనా యుద్ధ సమయంలో ఆయన విశాఖ పట్టణంలో ట్రెజరీ అధికారిగా పనిచేస్తున్న కాలంలో, విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిం చేందుకు పైడిమర్రి "ప్రతిజ్ఞ"కు రూపకల్పన చేశారు. రాసిన దానిని 1963లో విశాఖపట్నంలోని ఒక పాఠశాలలో తొలిసారిగా ప్రతిజ్ఞ చేయించారు. "ప్రతిజ్ఞ"ను ప్రముఖ రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు తెన్నేటి విశ్వనాథం దృష్టికి తీసుకెళ్లగా, సాహితీవేత్త అయిన అప్పటి విద్యాశాఖ మంత్రి, విజయ నగరం రాజాగా పేరు గాంచిన పీవీజీ రాజుకు అంద చేశారు. ఆయన నాటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డితో చర్చించారు. 1963లో "ప్రతిజ్ఞ" ను పాఠ్య పుస్తకాలలో చేర్చి ప్రతిరోజు ప్రార్ధనా సమయంలో చదివిం చాలని ఉత్తర్వులు జారీ చేసారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయ నిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహా మండలి సమావేశం జరిపి నపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించారు. 1965 తర్వాత కేంద్ర ప్రభుత్వం దీనిని ఇంగ్లిష్ లో పొందుపరచి దేశవ్యాప్తంగా అమలు చేశారు. పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలాను గుణంగా కొన్ని స్వల్ప మార్పులు జరిగి, కొన్ని గ్రాంథికం పదాల స్థానంలో వాడుక భాష వాడి, ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి తెచ్చారు.1965 జనవరి 26 నుంచి దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో చదువు తున్నారు. పాఠ్య పుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కెసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015–16 విద్యా సంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు.

# నాసిక్ లో ఘనంగా నాల్గవ ఉత్కర్ష మహోత్సవ కార్యక్రమం

**జూన్ 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** భారతదేశంలో సుప్రసిద్ధ కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల నాల్గవ ఉత్కర్ష సమారోహ కార్యక్రమం మహారాష్ట్రలోని నాసిక్ పుణ్య ప్రదేశంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి వైస్ ఛాన్సలర్ ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తి, లాల్ బహదూర్ శాస్త్రి సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ మురళీ మనోహర్ పాఠక్ మరియు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ శ్రీనివాస వర్కేడి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో దేశంలోని సుప్రసిద్ధ సంస్కృత విద్వాంసులు విచ్చేసి ఆధునిక తరానికి భారతీయ సంస్కృతి మరియు భారతీయ జ్ఞానాన్ని ఏ విధంగా అందించాలి అనే అంశం పైన సుదీర్ఘ చర్చలను నిర్వహించి, తద్వారా ఆధునిక సాంకేతికను ఉపయోగించి నవ సమాజానికి ఈ జ్ఞానాన్ని అందించాలని చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ మూడు విశ్వవిద్యాలయాలు కలిసి సంస్కృత భాషను మరింత ఉన్నతంగా భావితరానికి అందించడానికి విభిన్న ప్రణాళికలు తయారు చేస్తూ, వచ్చేటువంటి దశాబ్ద కాలంలో సంస్కృత ఔన్నత్యాన్ని, అందులో నిగూఢమైన జ్ఞానాన్ని ఆధునిక సాంకేతికను ఉపయోగించి విరివిగా విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా కొనసాగుతున్నామని తెలియజేశారు. భారత ప్రభుత్వం మరియు యుజిసి, ఎన్.ఇ.పి 2020 నియమ నిబంధనలను అనుసరించి సంస్కృత విషయాలతో పాటు, ఆధునిక, వైజ్ఞానిక విషయాలను పాఠ్య క్రమాల్లో చేర్చి సరికొత్త వరవడిని సృష్టిస్తున్నామని తెలియజేశారు. ఇకపైన అందరం కలిసి సంస్కృత భాష అభివృద్ధికి, భారతీయ సంస్కృతి సంరక్షణకు ముందుకు వెళ్లాలని ధృడ సంకల్పంతో నిశ్చయం తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో విశ్వవిద్యాలయం నుండి విభిన్న విభాగాల అధ్యాపకులు మరియు ఆధ్యాపకేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయడం జరిగినది.

# కరోనా కారణం చేత రద్దు చేయబడిన ప్యాసింజర్, ఎక్స్ ప్రెస్ రైళ్లను పునరుద్ధరించాలి

**బేతంచర్ల రైల్వే స్టేషన్లో మౌలిక వసతులు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలి**

**రెండో ప్లాట్ ఫామ్ లో కుర్చీలు, షెడ్డు నిర్మాణం తక్షణమే ఏర్పాటు చేయాలి**


**నంద్యాల జిల్లా : బ్యూరో జూన్ 09(ప్రజా జ్యోతి)** కరోనా సందర్భంగా రద్దయిన రైళ్ళను పునరుద్ధరించాలని మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన బేతంచర్ల రైల్వే స్టేషన్ నందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా, వైయస్సార్సిపి పట్టణ కన్వీనర్ పిట్టల.జాకీర్ హుస్సేన్, గోర్మానకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి నాగరాజు లు హాజరై అనంతరం పైవారు మాట్లాడుతూ.....వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు ముందు చూపుతో బేతంచర్ల పట్టణంలో రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసి బేతంచర్ల మీదుగా వెళ్లే అన్ని రైళ్ళు ను ఆపితే... నేటి పాలకులు మాత్రం రైళ్లు ఆపకపోయినా బేతంచెర్ల ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడినా మాకు పట్టదు అన్నచందంగా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు? కరోనా కారణంగా బేతంచర్లలో రద్దు చేసిన ఎక్స్ ప్రెస్ రైళ్ళను అన్నింటిని తక్షణమే నిలుపుదల చేసే విధంగా రైల్వే ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నంద్యాల పార్లమెంటు ఎంపీ శబరి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి , లు ఆలోచన చేయాలని, కనీసం ఒక్క ఎక్స్ ప్రెస్ రైలు కూడా ఆగకపోవడం వలన గుంటూరు, విజయవాడ లేదా తిరుపతి, బెంగళూరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు డోను లేదా నంద్యాల ప్రాంతాలకు వెళ్లి ఎక్కవలసి, లేదా దిగవలసి వస్తుందని, రెండవ ప్లాట్ ఫామ్ లలో ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలు, షెడ్డు నిర్మాణం లేక, కనీస మౌలిక సౌకర్యాలు లేక, మహిళలకు మరుగుదొడ్లు లేక, వృద్ధులు, వికలాంగులు నడవలేని వారికి సౌకర్యాలు లేవని ప్రయాణికులు తాగేందుకు కనీసం పరిశుభ్రమైన నీరు లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రయాణీకులు తాగేందుకు తక్షణమే ఐఎస్ఓ ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు బేతంచర్ల లోని పాలిష్ బండల కటింగ్ వర్క్ చేసే కార్మికులు దేశ నలుమూలలకు వెళ్లి పనిచేసి జీవనం సాగిస్తుంటారు వారు సుధీర ప్రయాణాలు చేయాలంటే కేవలం రైలు మాత్రమే దిక్కు... కానీ రైలు ఆగకపోవడంతో వారి పొట్ట కొట్టినట్లు అయిందని విచారం వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు. ఒకవైపు నిరంతరం కరువు కాటకాలతో బాధపడుతూ అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లో పూర్వ ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన కర్నూలు నుండి నేటి రాజధాని విజయవాడకు కోస్తా ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సౌకర్యంగా ఉండే విధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దుచేసి నాలుగు సంవత్సరాలు గడిచిన నేటికీ పాలకుల నిర్లక్ష్యంతో పునరుద్ధరించక పోవడంతో ప్రతిరోజు విధులు నిర్వహించే ఉద్యోగులు ఉపాధి పొందే చిరు వ్యాపారులు




చదువుకునే విద్యార్థులు చిరుద్యోగాలు చేసుకుంటున్న యువకులు, రైతులు వ్యవసాయ వలస కూలీలు భవనిర్మాణ కార్మికులు పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు రోడ్డు సౌకర్యం లేనందున ప్రజల సౌకర్యార్థం రైళ్లను తక్షణమే పునరుద్ధరించాలని నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రం నంద్యాల జంక్షన్ నుండి పలు జిల్లా కేంద్రాల మీదుగా నూతన రైళ్ళను నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ, వైఎస్ఆర్సిపి, ఏఐటీయూసీ, అఖిల భారత విద్యార్థి యువజన సమాఖ్య (ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్) జర్నలిస్టు సంఘం ఏపీయూడబ్ల్యూజే, మండల నాయకులు ఎల్లకృష్ణ, ప్రదీప్, భాస్కర్, కోట్ల మధు, అనపాల తిరుమలేష్, అల్తాఫ్, లయన్స్ క్లబ్ వలి, వీఆర్ఏ సంఘం నగేష్, పాలిష్ కట్టర్ ఎస్టీ హారుణ్, భాషా, ఆటో రవి, అభి, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు యువకులు బేతంచెర్ల ప్రజానికం పాల్గొన్నారు

## ఎంసెట్లో అత్యంత ర్యాంకు రావడంతో హర్షం వ్యక్తం చేసిన పోలవరం కోచింగ్ సెంటర్ శ్రీధర్ మాస్టర్


**ఆకుల నాగసాయి అఖిల్ కు 3151 వ ర్యాంకు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 9** తామ విద్యార్థులకు ఎంసెట్లో అత్యుత్తమ ర్యాంకులు రావడం ఎంతో ఆనందంగా ఉందని పోలవరం కోచింగ్ సెంటర్ మాస్టర్ శ్రీధర్ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. పోలవరంలో శ్రీధర్ మాస్టర్ కోచింగ్ సెంటర్ లో 2025 సంవత్సరంకు సంబంధించి శ్రీధర్ మాస్టర్ 8 మంది విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ ఇవ్వడం జరిగింది. కోచింగ్ ఇచ్చిన 8 మంది విద్యార్థులకు మంచిర్యాంకులు వచ్చాయని ఆకుల నాగసాయి అఖిల్ కు 3151 వ ర్యాంకు వచ్చిందని శ్రీధర్ మాస్టర్ తెలిపారు. మంచి కోచింగ్ ఇచ్చి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా తీర్చిదిద్దిన కోచింగ్ మాస్టర్ శ్రీధర్ కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంసెట్ లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను శ్రీధర్ మాస్టర్ అభినందించారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఘనంగా సన్మానం...

**పోలవరం ఎస్సై పవన్ కుమార్, తోటి సిబ్బంది**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 9** పోలవరం మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో కొన్ని సంవత్సరాలుగా విధి నిర్వహణలో భాగంగా కానిస్టేబుళ్లుగా సేవలు అందించి ప్రజల సమస్యలను పరిష్కారం చేసి ఉన్నత అధికారుల, ప్రజల మన్ననలు పొంది ఎన్నో ప్రశంస పత్రాలు అవార్డులు పొంది, సాధారణ బదిలీలో భాగంగా బదిలీపై వెళుతున్న కానిస్టేబుల్స్ నాగరాజు (జీలుగుమిల్లి), బాబి (గణపవరం), బాలాజీ (టీ నర్సాపురం)లకు శాలువాలతో పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానం నిర్వహించిన ఎస్సై పవన్ కుమార్. అనంతరం ఎస్సై మాట్లాడుతూ విధులలో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బదిలీ పై వెళ్ళటం తప్పనిసరి అందులో భాగంగా మీరు కూడా వెళ్ళిన చోట ప్రజల మన్ననలు, అధికారుల మన్ననలు పొంది పోలీస్ స్టేషన్ కు,పోలీస్ శాఖకు మంచి పేరు తో ఉన్నత పదవులకు చేరాలని అభినందనలు తెలిపారు. అలాగే పోలీస్ ఉద్యోగం అనేది కీలకమైనదన్నారు.ఇంత కాలం ఇక్కడ చాలా క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం మన స్టేషన్ కి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు బీమా శేఖర్, రైటర్ కె. శ్రీనివాస్, కానిస్టేబుళ్లు కోటేశ్వరావు, రాజ్ కుమార్, షాజహాన్, మురళీ, గంగరాజు, రమేష్, ప్రసాద్,బుల్లిరాజు, లేడీ కానిస్టేబుళ్లు నాగలక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును కలసిన ఎమ్మెల్యే గోవిందరావు.



**పాతపట్నం జూన్ 09 ప్రజా జ్యోతి న్యూస్** పార్వతీపురంలో షైనింగ్ స్టార్స్-అవార్డ్స్ 2025 కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను విశాఖపట్నం ఎయిర్ పోర్టులో స్వాగతం పలికిన పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు

## ఉత్కర్ష మహోత్సవంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులుచే రచించిన పుస్తకాల ఆవిష్కరణ



**జూన్ 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఉత్కర్ష మహోత్సవంలో విశ్వవిద్యాలయం యొక్క గణిత విభాగ అధ్యక్షులు మరియు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ప్రొ.వి.రమేష్ బాబు గారిచే రచింపబడిన వేదిక్ మ్యాథమెటిక్స్ అనే గ్రంథాన్ని లోకార్పణం చేయడం జరిగింది. అదేవిధంగా శ్రీ చైతన్య ఫిలాసఫీ అనే గ్రంధాన్ని గురుదక్షిణ హాల్ నందు విచ్చేసినటువంటి అతిథులు గ్రంథాలను ఆవిష్కరించి, ఈ గ్రంథాలు భావితరానికి ఉపయోగపడే ముఖ్యమైన విషయాలతో పొందుపరిచినవని అని సూచించారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు






**కొత్తూరు జూన్ 09, ప్రజా జ్యోతి న్యూస్** జూన్ 21న జరిగే యోగ్గాంధ్ర కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో యోగా గురించి అవగాహన కల్పించడానికి ప్రజలను ప్రేరేపించడానికి జూన్ 9న అన్ని గ్రామ సచివాలయాలు ,వార్డు సచివాలయాలలో ర్యాలీలు నిర్వహించాలని హెచ్.సి.ఎం ఆదేశించడం జరిగింది అందులో భాగంగా మండల స్థాయి నాయకులు, మండల స్థాయి అధికారులు అందరు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ యోగా ఇది హిందూ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం.శారీరక, సాధనల సమాహారం భాష యోగా అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం.ఇది హిందూత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం.మోక్షసాధనలో భాగమైన ధ్యానం అంతఃదృష్టి, పరమానంద ప్రాప్తి లాంటి అధ్యాత్మిక పరమైన సాధనలకు పునాది.దీనిని సాధన చేసే వాళ్ళను యోగులు అంటారు. వీరు సాధారణ సంఘ జీవితానికి దూరంగా మునులు సన్యాసులవలె అడవులలో ఆశ్రమ జీవితం గడుపుతూ సాధన శిక్షణ లాంటివి నిర్వహిస్తుంటారు. ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుంది. హఠయోగంలో భాగమైన శారీరకమైన ఆసనాలు శరీరారోగ్యానికి తోడ్పడి ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహధారుడ్యాన్ని, ముఖ వర్చస్సుని ఇనుమడింప చేస్తుంది. బుద్ధమతం, జైనమతం, సిక్కుమతం మొదలైన ధార్మిక మతాలలోనూ, ఇతర ఆధ్యాత్మిక సాధనలలోను దీని ప్రాధాన్యత కనిపిస్తుందనీ ఆయన తెలిపారు.లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇతర వ్యాయామాకంటే భిన్నమైన యోగాభ్యాసము దానిలో నిబిడీకృతంగా ఉన్నఆధ్యాత్మిక భావం కారణంగా దేశవిదేశాలలో విశేషప్రాచుర్యాన్ని సంతరించుకున్నది. ముఖ్యముగా పాశ్చాత్యదేశాల యోగా ప్రాచుర్యము, ఆదరణ అమోఘమైనది. పాశ్చాత్య దేశీయులకు యోగా మీద ఉన్న విశేషమైన మక్కువ, ఆకర్షణ లోక విదితం. బుద్ధ ఆరామలాలో ఇచ్చేశిక్షణలో యోగా కూడా ఒక భాగమే. వారి వేషధారణ క్రమశిక్షణ ప్రపంచ ప్రాముఖ్యత ఆకర్షణ సంతరించుకున్నది. భారతీయ సంప్రదాయిక యోగశిక్షణా తరగతులను అనేక దేశాలలో నిర్వహిస్తున్నారు. ఇతర వ్యాయాయములు శరీరదారుఢ్యాన్ని మాత్రమే మెరుగు పరచడములోదృష్టిని సారిస్తాయి. యోగాభ్యాసము ధ్యానం, ప్రాణాయామం లాంటి ప్రక్రియలు మానసిక ఏకాగ్రత వలన మానసిక ప్రశాంతతను కలిగించి మానసిక ఆరోగ్యానికి కూడా దోహద పడుతుంది. మానసిక వత్తిడులు , హృద్రోగము, రక్తపోటు లాంటి వ్యాధుల తీవ్రత తగ్గించటానికి తోడ్పడుతుందని పలువురి విశ్వాసం. సనాతన సంప్రదాయమైన యోగా అధునిక కాలంలో కూడా అనేకమంది అధునికుల అభిమానాన్ని చూరగొన్నదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎంపిడిఓ, సూపర్డెంట్ ,మండల స్థాయి అధికారులు,యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయాధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

**లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు..**

**కొత్తూరు, జూన్ 09 ప్రజా జ్యోతి న్యూస్.**దకొత్తూరు మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయం నందు రైతులకు విత్తనాలు, పంపిణీ చేసిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో వ్యవసాయాధికారులు ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండాలని లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు అన్నారు. కొత్తూరు మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయం నందు విత్తనాలు, పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తులసి వరప్రసాద్ రావు,రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో విత్తనాలు ,ఎరువులు ,వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు .అలాగే రైతులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు.అదేవిధంగా స్థానిక రైతులు సమస్యలను తెలపగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ద్వారా అతి తక్కువ సమయంలోనే సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,



నాయకులు,కార్యకర్తలు,రైతులు వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుంజవరం గ్రామంలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న...ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు




**పోలవరం అన్వేషణ న్యూస్ జూన్ 9** పోలవరం మండలం గుంజవరం గ్రామంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. మానవహారంగా ఏర్పడి టెన్షన్ వద్దు యోగాయే ముద్దు అనే నినాదాలు చేశారు. సర్పంచ్ కలుం బాపిరాజు మాట్లాడుతూ.. యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, శారీరక, మానసిక ఉల్లాసం, ఒత్తిడి తగ్గించడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలుం బాపిరాజు,పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్స్, ఆయలు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు నాయకులు ఎంసీఎన్ఆర్ఇజిఎస్ శ్రామికులు పాల్గొన్నారు.

## తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..



**పాతపట్నం జూన్ 09 ప్రజా జ్యోతి న్యూస్** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి బాధాకరం ఈరోజు వారి స్వగృహం వద్ద పల్లా కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...

# తెలుగు గంగ నీటిలో డ్రైనేజీ నీళ్లు కలిసి కలుషితమైన పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**34,44 వార్డులలో డ్రైనేజీ సమస్య మరియు గత నాలుగు నెలలుగా రోడ్డును తవ్వి వదిలేసిన సమస్యను తక్షణ పరిష్కరించాలి. సిపిఎం డిమాండ్.**

**జూన్ 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** 34 44 డివిజన్లో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించిన సిపిఎం నేతలు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నగర కార్యదర్శి కే వేణుగోపాల్ ఇరువురు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ఏ ఎస్ ఆర్ కాలనీలోని రోడ్డును తవ్వి వదిలిపెట్టేసారని అన్నారు. తెలుగు గంగా నీటిలో డ్రైనేజీ నీళ్లు కలిసి నీళ్లు కలుషితమై ప్రజలు తీవ్రమైన అనారోగ్యాల పాలవుతున్న మున్సిపల్ కమిషనర్ కూడా పర్యటించి పరిశీలించారు. అయినా ఈ సమస్య పరిష్కారం కాకపోవడంతో నేడు సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. సుందరయ్య నగర్, సప్తగిరి నగర్ ప్రాంతాలలో డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉన్నాదని రోడ్లు మొత్తం గుంతల మయమై ప్రజలు నడవలేని స్థితిలో రోడ్లు ఉన్నాయని తక్షణం పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. దోమల బెడదా చాలా తీవ్రంగా ఉందని రోజు సాయంత్రం పాగింగ్ చేయాలనీ ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు చేపడుతామని తెలిపారు. స్పందించిన కమిషనర్ గారు అధికారులు పిలిచి వెంటనే సమస్య పరిష్కారం కావాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి బుజ్జి ఎం నరేంద్ర ఆర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షిపై దాడి మీడియా గొంతునొక్కే ప్రయత్నమే

**ఎంపీ గురుమూర్తి**

**జూన్ 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి సాక్షి కార్యాలయంపై కూటమి నాయకుల దాడి చేసిన విషయాన్ని తెలుసుకున్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హుటాహుటిన రేణిగుంట లోని సాక్షి యూనిట్ కార్యాలయానికి చేరుకున్నారు. సాక్షి సిబ్బందిని అడిగి దాడి జరిగిన తీరు గూర్చి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. సాక్షిపై దాడి మీడియా గొంతు నొక్కే ప్రయత్నమని అన్నారు. అయిదు సంవత్సరాల తమ ప్రభుత్వ హయాంలో కూటమి పార్టీలకి మద్దతు తెలిపే మీడియా వేదికగా తమ నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డిని వారి సతీమణి వైఎస్ భారతిని అనరాని మాటలు మాట్లాడినా ఇలా ఏ రోజు కూడా భౌతిక దాడులకు పాల్పడిన సందర్భాలు లేవని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతి భద్రతలకు ఇదో ఉదాహరణగా అభివర్ణించారు. ఒక పత్రికలో వచ్చిన వార్తను ఊటంకిస్తూ విశ్లేషకుడు మాట్లాడిన మాటలను సాకుగా చూపుతూ, చర్చలో పాల్గొన్న ప్రముఖ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు క్షమాపణ తెలిపినా కూడా ఇలా సాక్షి సంస్థలపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని సూచించారు. రెడ్ బుక్ రాజ్యాంగం ఇప్పుడు జర్నలిస్ట్ ల వరకు వచ్చిందని భవిష్యత్ లో ఎలాంటి పరిణామాలకి దారి తీస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని డైవర్షన్ పాలిటిక్స్ అన్ని రోజులు చెల్లవని కూటమి ప్రభుత్వానికి కూకటి వేళ్ళతో పెకలించే రోజు



దగ్గరలోనే ఉందని హెచ్చరించారు.

# యోగాతో ఆరోగ్యాంధ్ర

**ప్రతీ ఒక్కరూ తమ జీవన శైలిలో యోగాను అంతర్భాగం చేసుకోవాలి**

**టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్**






**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్ :** యోగాతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యపడుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి అన్నారు. పొందూరు మండల కేంద్రంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ కార్యాలయం నుండి బస్టాండ్ వరూ ర్యాలీ నిర్వహించారు. వీటితో పాటు కాంప్లెక్స్ ఆవరణంలో మానవహారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాను ప్రతీ ఒక్కరూ తమ జీవన శైలి లో భాగం చేసుకోవడం ద్వారా ఆరుగ్యం తో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగా చేయడం ద్వారా వివిధ రకాల వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని తెలిపారు.యోగా లో ఉండే ప్రతీ ఒక్క ఆసనానికి ఒక ప్రత్యేకత ఉంటుందని , ఆసనాలతో పాటు ప్రాణాయామం వంటివి చేయడం వల్ల శ్వాసక్రియ సమర్ధవంతంగా జరిగి అనారోగ్య సమస్యలు తలెత్తవన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి , ఎంపిడిఓ మన్మధ రావు , ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం , ఏ.పి.ఓ పైల శ్రీనివాస రావు ,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు

# నేడే సోమలింగేశ్వర స్వామి రెండవ వార్షికోత్సవం వేడుకలు



**ప్రజాజ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని మునవసరాల గ్రామంలో నేడే సోమలింగేశ్వర స్వామి రెండవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామంలోని గ్రామ పెద్దలు తెలిపారు, వారు మాట్లాడుతూ పురాతనమైన సోమ లింగేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి రెండు సంవత్సరాలు కావస్తున్నాన సందర్భంగా నొసరాలలో ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు, రెండవ వార్షికోత్సవ సందర్భంగా గ్రామంలో పంచమాంకముల నాటకం నిర్వహిస్తున్నామని తెలిపారు, సోమలింగేశ్వర ఆలయమును విద్యుత్ దీపాలతో, పూలు, రంగులతో అలంకరించారు, కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామివారికి కృపాపాతులు కావాలని గ్రామ పెద్దలు తెలిపారు.

# పోలవరంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ర్యాలీ నిర్వహించిన.. పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు

**పంచాయతీ సెక్రటరీ వై. కొండలరావు**

**పోలవరం ప్రజాజ్యోతి యాంకర్ న్యూస్ జూన్ 9** పోలవరం మండలం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ ఆవరణ నుండి వై జంక్షన్ వరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ర్యాలీగా నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి టెన్షన్లు వద్దు యోగాయే ముద్దు అని నినాదాలు చేశారు. ఈ యోగాంధ్ర కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు మాట్లాడుతూ... భారతదేశంలో పుట్టిన యోగా విశ్వ వ్యాప్తం అవుతోందన్నారు. నేడు ఎన్నో దేశాలు యోగాను దినచర్యలో భాగం చేసుకున్నాయని తెలిపారు. మన దేశంలో కూడా యోగాకు ఆదరణ పెరుగుతోందని అన్నారు. ప్రతి రోజూ యోగాసనాల ద్వారా రోగాలు, రుగ్మతలు దరిచేరకుండా చేయవచ్చని ఆయన అన్నారు. జూన్ 21న యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల పాటు ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ప్రతీరోజూ వివిధ వర్గాల వారు, చిన్నారుల నుంచి వృద్దుల వరకు అందరితో యోగాసనాలు చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కంభంపాటి శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ వై. కొండలరావు, పంచాయతీ మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని, నీటి సంఘం మంగిన కొండ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు మాధవి,విజయకుమారి,ఎంజిఎన్ఆర్ఇఎస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ శ్రామికులు, ప్రజలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఏపిపిజిసెట్-2025 తొలిరోజు 17 సబ్జెక్టులకు పరీక్షలు

**జూన్ 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి పక్షాన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించే ఏపిపిజిసెట్-2025 పరీక్షలు 9/6/2025 ఉదయం 9 గంటలకు ప్రారంభమైనాయి. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అప్పారావు లాంఛనంగా కీ విడుదల చేసి ప్రారంభించారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు కోడ్ అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఆచార్య పి సి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రోజు మూడు సెషన్స్ లో మొత్తం 17 సబ్జెక్టులకు ఎంట్రన్స్ జరిగాయని అన్నారు. ఇంగ్లీష్, సంస్కృతం, తమిళం, లలిత కళలు, స్సెరికల్చర్ ,పాలిమర్ సైన్స్, జనరల్, హిందీ,ఉర్దూ, ప్రదర్శన కళలు, హిస్టరీ, ఎడ్యుకేషన్, ఎలక్ట్రానిక్స్, జియాలజి, తెలుగు,ఫుడ్ న్యూట్రీషన్, స్టాటిస్టిక్స్ పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. 14




కేంద్రాల్లో ( హైదరాబాద్ సహా) పరీక్షలు జరిగాయని, 81%శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షలు ఏపి ఆన్లైన్, టి.సి.యస్ బృందం పర్యవేక్షణలో సాగుతుందని కో కన్వీనర్ ఆచార్య సురేంద్ర బాబు తెలిపారు.

# పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా

**బి.వి.రంగా శాలివాహన నియామకం**

**పత్తికొండ/తుగ్గలి, ప్రజా జ్యోతి** పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా మండల కేంద్రమైన తుగ్గలి కి చెందిన బీవీ రంగా శాలివాహన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా కమిటీ నియమించింది. పత్తికొండ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గ కమిటీలో చోటు లభించిండం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యామ్ కుమార్, శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర కు రుణపడి ఉంటామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. గత కొన్నేళ్లుగా టిడిపి యువ నాయకునిగా క్రియాశీలక నేతగా ఉంటూ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. తనకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన పత్తికొండ ఎమ్మెల్యే కేయి శ్యామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో పదవి ఇచ్చినందుకు బాధ్యతాయుతమైన సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి



అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. టీడీపీ లో నాయకుడికి గుర్తింపు నిచ్చి డైరెక్టర్ గా స్థానం కల్పించడం పట్ల పలువురు టీడీపీ హర్షం బి.వి.రంగా శాలివాహనకు హర్షం వ్యక్తం చేశారు.

# వేరు శనగ సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు..




**ప్రజా జ్యోతి తుగ్గలి**తుగ్గలి మండలం పరిధిలోని బొంది మడుగుల గ్రామ పంచాయతీ లోని రైతు భరోసా కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ వ్యవసాయశాఖ అధికారి మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీ చిన్న వెంకటేష్ ఆద్వర్యంలో బొంది మడుగుల గ్రామం లోని స్థానికంగా ఉన్న రైతు భరోసా కార్యాలయంలో గ్రామ సర్పంచాళహదారులు టీడీపీ నాయకులు ఎస్ ప్రతాప్ యాదవ్ గ్రామ పంచాయతీ లోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వేరుశనగ సబ్సిడీ విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సలహా దారులు ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ రాయితీపై వేరుశనగ విత్తన బొందిమడుగుల రైతు సేవ కేంద్రం పరిధిలోని రైతులకు 2025 ఖరీఫ్ సీజన్లో 40శాతం రాయితీపై వేరుశనగ విత్తన పంపిణీ సోమవారం రోజు రైతు సేవ కేంద్రంలో రైతులకు అందించడం సంతోషంగా ఉన్నదని,ఇందులో భాగంగా బొందిమడుగుల రైతులకు కె 6 రకం 50 క్వింటాల్సు మరియు టీసీజిఎస్ 1694 క్వింటాల్సు అందుబాటులో ఉంచడం జరిగింది. గ్రామ రైతులకు వేరుశనగ విత్తనాలు కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కూడా వీలు కల్పించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ లోని టీడీపీ నాయకులు కార్యకర్తలు వీరేంద్ర.వెంకటరాముడు వెంకటేశు.సుబ్బయ్య.నాగేష్ బి.వెంకట రాముడు.ఎస్ మాబు.ఎంపీఈఓలు రంగయ్య.లక్ష్మి.రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# మండల కేంద్రమైన అనంతగిరిలో యోగా ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగులు



**అనంతగిరి జూన్. 9 ప్రజా జ్యోతిన్యూస్. రిపోర్టర్. శంకర్** మండల కేంద్రమైనఅనంతగిరిలో సోమవారం నాడు అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.వి కుమార్ ఆధ్వర్యంలో11.వ యోగ దినోత్సవం సందర్భంగా మండల ఉద్యోగులు పాల్గొని.మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రారంభించిన యోగా ర్యాలీ అనంతగిరి ప్రధాన కేంద్రం వరకు కొనసాగించి అందరూ ప్రతిరోజు ఉదయం యోగా చేయాలని. ఆరోగ్యవంతులుగా ఉండాలని. ఆరోగ్యమే .మహాభాగ్యం అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎం.పీ.పీ.నీలవేణి జెడ్పిటిసి గంగరాజు. వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైళ్లను పునరుద్ధరించాలని సిపిఐ ఆధ్వర్యంలో పెండేకల్ ఆర్ఎస్ లో స్టేషన్ మాస్టర్ కు విన్నత పత్రాన్ని అందజేసిన

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్**

**సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్**




**ప్రజా జ్యోతి తుగ్గలి,** తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ జంక్షన్ పరిధిలోని దాదాపు 10 గ్రామాల ప్రజలు సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరసూల్, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ మాట్లాడుతూ కరోనా టైం లో రద్దయిన ప్యాసింజర్ ఎక్స్ప్రెస్ రైల్లను మళ్ళా తిప్పాలంటూ గుంతకల్ డిఆర్ఎంకు విన్నత పత్రం పంపియాలంటూ స్టేషన్ మాస్టర్ కు విన్నత పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు నబి రసూల్ గారు తుగ్గలి మండలం సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ గారు తుగ్గలి మండలం సహాయ కార్యదర్శి చదువుల కాశి సిపిఐ గ్రామాల కార్యదర్శి సూరారెడ్డి, ఫొటో వెంకటేష్, మద్దిలేటి, వినోదు ప్రతాప్ బాబు పీరా నాగరాజు మారెళ్ళ నాగేష్ సిపిఐ సీనియర్ నాయకులు నరసింహులు రాంపల్లి లాలప్ప రంగడు రామిరెడ్డి సుంకన్న బాలగౌడు కోళ్ల ఫారం ఆంజనేయులు మరియు చుట్టుముట్టు గ్రామాల ప్రజలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అసభ్యకరంగా మాట్లాడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు చేసిన జన సైనికులు

**ప్రజా జ్యోతి విలేకర్ సుబ్బు పామిడిం** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి అభివృద్ధి చేయాలని దిశగా అడుగులు వేస్తుంటే కొంతమంది సాక్షి మీడియాలో మీడియాలో పనిచేస్తున్నటువంటి శ్రీనివాసరావు కృష్ణంరాజు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని చెప్పడం చాలా విద్యురంగా ఉంది ఒకపక్క కూటం ప్రభుత్వం వచ్చి అభివృద్ధి చేయలని అక్కడ ఉన్నటువంటి మహిళలు సంవత్సరాల తరబడి దీక్ష చేసి అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేస్తున్నటువంటి మహిళలపై అసభ్యకరంగా మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు ఏది ఏమైనా మహిళలపై అసభ్యకరంగా మాట్లాడిన వారిని అరెస్టు చేసి సాక్షి సీఈవో భారతి కూడా వెంటనే వారికి క్షమాపణ చెప్పాలి ఇంత జరుగుతున్న మరలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సజ్జన రామకృష్ణారెడ్డి మహిళల పట్ల పై మల్ల అసభ్యకరంగా మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉంది ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలామంది మహిళలను అసభ్యకరంగా మాట్లాడిన వారు ఇప్పుడు జైల్లో ఉన్న కొంతమందికి ఇప్పుడు కూడా బుద్ధి రావట్లేదు ఇలాంటి వారిని నడిరోడ్లో ఉరి తీయాలి ఎంతోమంది లక్షలాదిమంది ఎదురుచూస్తున్నటువంటి అమరావతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరికి వెళ్లి అమరావతి అభివృద్ధి చేయాలని ఒకపక్క అభివృద్ధి చెందుతుంటే అమరావతిలో మహిళలపై



అసభ్యకరంగా మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉంది వెంటనే దీన్ని అరెస్టు చేయాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శరత్ బాబు, ప్రధాన కార్యదర్శులు జగదీష్ షేక్షావలి,లాలు స్వామి, వడ్డే రాము, కత్రిమల సుబ్బు,లాయర్ సతీష్, రోషన్ జమీర్, సూర్య, సలీం తదితరులు పాల్గొన్నారు

# సాక్షి జర్నలిస్టుపై కేసు నమోదు

పత్తికొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తెలుగుదేశం మహిళ అధ్యక్షురాలు ఈరమ్మ

**ప్రజా జ్యోతి పత్తికొండ** రాజధాని అమరావతిపై జర్నలిస్ట్ కృష్ణంరాజు అభ్యంతరకరమైన వ్యాఖ్యలు పై తెలుగు మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా పత్తికొండ పోలీస్ స్టేషన్లో జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్, కృష్ణంరాజులపై తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఈరమ్మ మరియు కవిత ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షి ఛానల్లో కృష్ణంరాజు అనే వ్యక్తి రాజధాని పై మరియు అమరావతి కి భూములు ఇచ్చిన మహిళలపై నీచంగా మాట్లాడారని మండిపడ్డారు. ఐదేళ్లుగా అమరావతిని చంపిన వైసీపీ నేతలు ఇంకా కుట్రలు చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా చేసిన జగన్ ఇప్పుడు నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రుల రాజధాని అమరావతి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంటే రాజధాని అభివృద్ధిని చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆయన ఛానల్ సాక్షి విషయం కక్కుతున్నాయన్నారు. రాజధాని మహిళలు



అంటే నాలుగు జిల్లాల వారే ఉన్నార అని తెలిపారు. కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు ఇళ్లల్లో ఆడవాళ్లు ఉన్నరనే విషయాన్ని వారు మరచిపోయారా అని ప్రశ్నించారు. ఈ ఘటనను సాక్షి యాజమాన్యం కనీసం ఖండించలేదని చెప్పారు. సాక్షి మీడియాతో పాటు, కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని పత్తికొండ పోలీస్ స్టేషన్ లో రూరల్ సిఐ పులి శేఖర్ గారికి కి ఫిర్యాదు చేశారు.

## ఎటువంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విద్యుత్ శాఖ ఏ.ఈ వి సుధీర్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో ఈ నెల 16,17,18 తేదీ లలో జరగబోయే పైడితల్లి అమ్మవారి పండుగ నేపద్యంలో ప్రజలు ఎటువంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏ.ఈ వి సుధీర్ తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ తమ ఇంటికి పెట్టుకున్న సీరియల్ లైటింగ్ సెట్ లకు టేపింగ్ చేసుకోవాలని , వీటితో పాటు జనరేటర్ వాడుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు ఎటువంటి ఫ్లెక్సీ కు ,బ్యానర్ లు కట్టవద్దని తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం ఏర్పడిన విద్యుత్ సిబ్బందికి ఈ నెంబర్ల ద్వారా టోల్ ఫ్రీ నెం.1912,
9347777226,9440812411,9493178260
తెలియజేయాలని కోరారు.

## వైయస్సార్ సిపి మండలం కో ఆప్షన్ మెంబర్ సిపాయి భాష ను పరామర్శించిన నైరుతి రెడ్డి



**గుంతకల్లు జూన్ 9 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గంలో వైయస్సార్ సిపి కార్యకర్తలకు, నాయకుల కు ఎల్లవేళలా అండగా ఉంటు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగుతూ వారికి ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటు నిత్యం ప్రజల్లో ఉండే వై విఆర్ కుటుంబం ,కొన్ని ఆరోగ్య కారణాల రీత్యా సిపాయి భాష ఆరోగ్యం బాగోలేదని తెలుసుకున్న అనంతపురం వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించడం జరిగినది. వారి వెంట వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు నూర్ నిజామి మరియు దశరథ్ మరియు తదితరులు ఉన్నారు.

## జిల్లాలోనే గుంతకల్లు నియోజకవర్గంని ఉత్తమ నియోజకవర్గం

గా నిలుపుదాం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూన్ 9 (ప్రజా జ్యోతి):** సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు నిరావహించిన కన్స్టిట్యూన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి హాజరయ్యారు. ఈసందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 కార్యక్రమం చేపట్టి భవిష్యత్ లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ఆలోచిస్తున్నారు. అదే విదంగా గుంతకల్లు నియోజకవర్గం లో కూడా మూడు మండలాలలో ప్రధాన సమస్యలను పరిష్కరించి రాబోయే 15 సంవత్సరాలు నియోజకవర్గం అభివృద్ధి పనులు గురించి ఈ సమావేశంలో




చర్చించుకున్నా మని అధికారులకు అందరు బాగా పనిచేసి మన జిల్లాలోనే గుంతకల్లు నియోజకవర్గంని అగ్రగామీగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు

జయరాం, మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు జూన్ 9 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 18 వ వార్డు వాల్మీకి నగర్ లో వాల్మీకి కమిటీ హాల్ నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి వాల్మీకి భోజనశాల నిర్మాణం కోసం ఎంపీ నిధులతో 10 లక్షల రూపాయలు మరియు 3 లక్షల 20 వేల రూపాయలతో తాగునీటి పైప్లైన్ పనులను ప్రారంభించడం అయినదని, ఆనాడు శుభోదయం కార్యక్రమంలో వార్డులోని కాలనీవాసులు నీటి కొరత తీవ్రంగా ఉందని మా దృష్టికి తీసుకురావడంతో నేడు వారి కోరిక మేరకు వారి సమస్య లను తీర్చే దిశగా తాగునీటి పైప్లైన్ పనులను ప్రారంభిస్తు న్నట్లు ఎమ్మెల్యే తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి మరియు గుంతకల్లు మున్సిపల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బిఎస్ కృష్ణారెడ్డి, జనసేన సమన్వయకర్త వాసగిరి మణికంఠ,మున్సిపల్ కమిషన ర్ నయీమ్ అహ్మద్, ఎమ్మార్వో రమాదేవి,18వార్డ్ మాజీ కౌన్సిలర్ కౌన్సిలర్ సరోజమ్మ,తలారి మస్తానప్ప, టిడిపి మైనార్టీ నాయకులు గుజిరి మొహమ్మద్ ఖాజా, కాంట్రాక్టర్ గోపాల్,మరియు




కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేస్తున్నాం

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూన్ 9 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు 15వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 10లక్షల 17వేల 178రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఎంతో మంది నిరుపేదలు అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స కొరకు డబ్బులు లేక అప్పులు చేసుకొని చికిత్స తీసుకుని అనంతరం తన వద్దకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్నారని వారికి అండగా నిలబడుతూ పార్టీ లకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తున్నా మని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఒక దేవుడిలా మా కుటుంబాలను



ఆదుకుంటు న్నారని ఆయన కు వారి సోదరులకు మా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ..




**పాతపట్నం జూన్ 09 ప్రజాజ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 175 నియోజకవర్గాల వారీగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించారు. స్వర్ణాంధ్రఏ2047 విజన్ కు అనుగుణంగా నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేయడం జరిగింది.సివిఎపి చైర్ పర్సన్ గా శాసనసభ్యులు ఉంటారు.విజన్ 2047 సారాంశం వెల్త్ హెల్త్ హ్యాపీనెస్ 10 సూత్రాలతో నియోజకవర్గం అభివృద్ధి సాధించవచ్చని పేదరిక నిర్మూలన ధ్యేయంగా విద్య,వైద్య,ఉద్యోగ రంగాలలో మనం పురోగతి సాధించగలం ఈరోజు నియోజకవర్గం 2047 విజన్ స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ నియోజకవర్గ కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్ ఎన్ వి శ్రీధర్ రాజా, మండల తహసీల్దార్ కిరణ్ ,ఐదు మండలాల ఎంపీడీఓ లు,అధికారులు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల అక్రమాలు పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ




**జూన్ 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి నగరంలోనీ ఎస్. ఆర్ జూనియర్ కళాశాల అక్రమాలు పై ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన. సోమవారం మధ్యాహ్నం కళాశాల ముందు నిరసన చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు అక్బర్, రవి లు మాట్లాడుతూ ఎస్. ఆర్ కళాశాల లో వేలకు వేలు ఇంటర్మీడియట్ బోర్డ్ నిబంధనలు కు విరుద్ధంగా విద్యా వ్యాపార కేంద్రంగా ఎస్. ఆర్ కళాశాల మారింది అని వారు అన్నారు. కళాశాల లో బుక్స్ కచ్చితంగా కొనాలని నిబంధనలు పెట్టి ఒక్కో విద్యార్థి నుంచి 9500 రూపాయలు బుక్స్ పేరు మీద వసూలు చేస్తూ, కోర్స్ ఫీజు కూడా 30 వేలు నుంచి 50 వేల దాక వసూల్ చేస్తున్నారనీ తక్షణమే కళాశాల ను విజిట్ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆర్ ఐ ఓ దృష్టి కు తీసుకెళ్లడం తో రేపు విజట్ చేసి నిజంగానే ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటాం అని వారు ఇచ్చిన హామీతో నిరసన ఆపారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, జిల్లా నాయకులు శివ, చరణ్, రమణ, ఏశస్వి, తిమ్మాప్ప పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో లో యోగా వేడుకలు :



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** శృంగవరపుకోట ఆర్టీసీ డిపోలో విజయనగరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారి ఆదేశాలపై డిపో మేనేజర్ శ్రీ కె. రమేష్ గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా వేడుకలలో భాగంగా యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఎస్. కోట లో వున్న "మోక్ష యోగ విద్యామందిరం" యోగ గురువు శ్రీ కోటేశ్వరరావు గారిని ఆహ్వానించి అతని ద్వారా యోగ మెలకువలను నేర్పించారు. ట్రాఫిక్, గ్యారేజ్, ఆఫీస్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మొత్తం అంతా 50 మందికి పైగా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి డిపో మేనేజర్ మాట్లాడుతూ యోగా చేయడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం సమకూరుతుందని, మరియు ఒత్తిడి ని, ఆందోళన ను తగ్గించి నిరాశ నిస్పృహల నుంచి బయటపడవచ్చని అన్నారు. అనంతరం యోగా మాస్టర్ శ్రీ కోటేశ్వరరావు గారిని ఘనంగా సన్మానించారు.

## అరకు ఇన్చార్జిని కలిసి సమస్యలపై ఫిర్యాదు చేసిన క్లస్టర్ ఇంచార్జి బాబి.



**అనంతగిరి జూన్. 9 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండలంలో ఎగువ శోభ పంచాయితీ పరిధి కొత్తవలస. హేక్టగూడ మర్దగూడ. బీస్ పురం. తదితర గ్రామాలలో మంచినీటి.అంగనవాడి భవన నిర్మాణలు.రహదారులు. సీసీ రోడ్లు మొదలగు సమస్యలు ఉన్నాయని. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుని నిధులు మంజూరు కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరుతూ సోమవారము నాడు తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్ దొన్ను దొరను అరకు కార్యాలయంలో కలిసి. సమస్యలపై ఫిర్యాదు చేశానని క్లస్టర్ ఇంచార్జి బాబి. ప్రజా జ్యోతి కి తెలిపారు

# పలు సమస్యలపై గ్రీవెన్స్ లో జేసీకి పిర్యాదు చేసిన

ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో జరిగిన గ్రీవెన్స్ లో జాయింట్ కలక్టర్ ని ఆమదాలవలస నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ కలిసి ఆమదాలవలస నియోజకవర్గం కు సంబంధించి పలు సమస్యల పై వినతులు అందించారు. తక్షణమే సమస్యలకు పరిష్కారం కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆముదాలవలస నియోజకవర్గం పరిధిలో ఎన్ .ఆర్.జి.ఈ.ఎస్ మెటీరియల్ పనుల్లో భాగంగా మంజూరు కాబడిన 250 కోట్ల రూపాయల పనులలో చట్ట వ్యతిరేకంగా పక్క జిల్లాల నుండి కాంట్రాక్టర్ల పేరుతో స్థానిక అధికార పార్టీ నాయకులు గ్రామపంచాయతీలను పక్కనపెట్టి స్వాహా చేస్తున్న ప్రయత్నాలను నిలుపుదల చేయాలన్నారు.మున్సిపాలిటీలో గల ఎంతో ప్రతిష్టాత్మకమైన లక్ష్మీ నగర్ హై స్కూల్ నందు సుమారు 1200 మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు .గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి నందు 241 మంది విద్యార్థులు హాజరుకాగా ,228 మంది ఉత్తీర్ణులయ్యారని, అందులో 500 మార్కులు పైబడి 87 మంది విద్యార్థులు సాధించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం 350 మంది విద్యార్థులు ఇప్పటికే స్కూల్లో ప్రవేశాలు తీసుకోవడం జరిగిందని అటువంటి స్కూలుకు సరియైన స్కూల్ స్థలము , మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ స్కూల్ కేవలం 6 సెంట్లు స్థలంలో నిర్వహణ జరుగుతుందని , రైల్వే స్టేషన్కు పక్కనే ఉండడం వలన తీవ్ర శబ్ద కాలుష్యాలతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ నరకాన్ని అనుభవించాల్సి వస్తుందన్నారు. వీటితో పాటు ప్రధాన రహదారి ను అనుసరించి ఉండటం తీవ్ర ట్రాఫిక్ సమస్యలను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని,అందువలన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుసరించి ఉన్న ప్రభుత్వ స్థలాన్ని స్థానిక లక్ష్మీ నగర్ హైస్కూల్ కు కేటాయించి ఆ స్కూల్ విశిష్టతను కాపాడి, వారికి విశాలమైన స్థలమును కేటాయించి సరైన మౌలిక సదుపాయాలని కోరారు. ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ పథకంలో భాగంగా మంజూరు కాబడిన బూర్జ అల్లన రోడ్డు నిర్మాణంలో ఎటువంటి భూ సేకరణ చేయకుండా ప్రైవేట్ వ్యక్తుల భూములను ధ్వంసం చేస్తూ ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తుల 56 సెంట్లు భూమి , తోట ధ్వంసం చేసి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు.,ప్రైవేట్ వ్యక్తుల అనుమతి లేకుండా భూమిలో చొరబడి రోడ్డు వేసినందుకు సంబంధిత



అధికారులపై క్రిమినల్ చర్యలు చేపట్టి వెంటనేసంబంధిత రైతులకు నష్టపరిహారాన్ని మంజూరు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.వీటితో పాటు మొదలవలస గ్రామపంచాయతీ పరిధిలో మంజూరు కాబడిన ఎన్ఆర్ఇజిఎస్ సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి గ్రామ పంచాయతీ సిద్ధంగా ఉందని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు వెంటనే తగు సూచనలు జారీ చేసి గ్రామ పంచాయితీ ద్వారా పనులు జరిగేటట్లుచర్యలు తీసుకోవాలని తెలిపారు.

# విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు.

ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

**పోడూరు / ఆచంట,జూన్9,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేసి వారి అవసరాలను గుర్తించి ప్రభుత్వం భవిష్యత్తు ప్రణాళికలు ప్రభుత్వం రూపొందించనున్నదని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆచంట ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ ద్వారా నియోజకవర్గ ప్రజల అవసరాలను తీర్చనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పారిశ్రామిక ఉపాధి విద్య ఆరోగ్యం తదితర అన్ని విభాగాలలో వారి యొక్క స్థితి గతులు ప్రభుత్వం మెరుగుపరుస్తుందని అన్నారు. భవిష్యత్తు లక్ష్యాలు సాధించడానికి అధికార యంత్రాంగం పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే




పితాని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, మండల టిడిపి అధ్యక్షుడు చిలుకూరి సీతారాం, జనసేన మండల అధ్యక్షుడు జవ్వాది బాలాజీ శ్రీనివాసు, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసు, కేత మీరయ్య, బోడపాటి దుర్గాప్రసాద్, పలువురు కూటమి నాయకులు నియోజకవర్గ ప్రత్యేక అధికారి గ్రౌండ్ వాటర్ టెస్టింగ్ డైరెక్టర్



డాక్టర్ కె గంగాధర్ రావు, ఎంపీడీవోలు వి పూర్ణ బాబ్జి, బి మంగ కుమారి, సూర్యనారాయణ ప్రభాకర్ రావు ఆచంట నియోజకవర్గం లోని తహ సిల్దారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు చెయ్యాలి

నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆర్డీవోకు ఏఐకేఎంఎస్ వినతి



**గుంతకల్లు జూన్ 9 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు మండలంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, అలాగే కుటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కమిటీ సభ్యులు టి రామాంజనేయు లు ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రామాంజనేయు లు మాట్లాడుతూ గుంతకల్లు మండలంలోని నిరుపేదలు కూలి పని చేసుకుని జీవిస్తు న్నారని, వీరికి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు అర్జీలు పెట్టుకున్న ఇంటి స్థలాలు ఇవ్వలేదని, కావున కూటమి ప్రభుత్వం ఈ నిరుపేదల పైన దయవుంచి సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన ఇంటి స్థలాలు మంజూరు చేసి నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలని, అలాగే సూపర్ సిక్స్ లో భాగమైన తల్లికి వందనం, రైతులకు పెట్టుబడి సహాయం, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇస్తామని చెప్పిన రూ:1500 ఇంతవరకు ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి అయిపో తుంది. కాబట్టి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆర్డిఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు ఎం.జక్కన్న,పి. భాస్కర్,ఎస్.ఆశ బిబి,పార్వ తి, తులసమ్మ, సరిత ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వేద భూమిని వేశ్యల రాజధాని అనడం ధారుణం

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం

**బూర్జ ,ప్రజా జ్యోతి న్యూస్** దేవతలు నడయాడిన వేద భూమి అమరావతిని వైసీపీ పెయిడ్ అనలిస్టులు, జర్నలిస్టుల ముసుగులో ఉన్న వైసీపీ కార్యకర్తలు హైందవ సోదరుల మనోభావాలను కించపరిచేలా అమరావతిని వేశ్యల రాజధాని అనడం దారుణమని ఉమ్మడి శ్రీకాకుళం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం అన్నారు. అనేక త్యాగాలు చేసి రాజధాని అమరావతికి భూ ములిచ్చిన మహిళా రైతులను సైతం కించపరుస్తూ మాట్లాడడం దారుణమని, తక్షణం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జయరాం కోరారు. ఈ మేరకు సోమవారం జనసేన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన పుణ్యభూమి అమరావతి తగయాగానికి రూపమైన మహిళలను అవమానపరిచి, అగౌరవంగా మాట్లాడిన వారికి శిక్షలు తప్పవని సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలోనూ చెప్పారని, దానికి అనుగుణంగా మాజీ సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతిని అవమానకరంగా మాట్లాడిన సొంత పార్టీ కార్యకర్తపై కేసులు పెట్టించి చిత్తశుద్ధి



నిరూపించుకున్నారన్నారని తెలిపారు. రాజధాని అమరావతికి భూములిచ్చిన మహిళలపై నీచంగా మాట్లాడిన వారిపై చంద్రబాబు నాయ్డు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, మహిళా చైర్పర్సన్ రాయపాటి శైలజ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కొల్లజయరాం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లాభాం జనసేన నాయకులు దాలినాయ్డు, జనసైనికులు పాల్గొన్నారు

## ఏరియా వైద్యశాల లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేసిన ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు

**నందిగామ, జూన్ 09 (ప్రజాజ్యోతి)** నందిగామ పట్టణంలో ఏరియా ప్రభుత్వ వైద్యశాల లో నందు ప్రతి నెల 9 వ తారీఖున గర్భిణీ స్త్రీలకు పమ్సా ప్రోగ్రాం జరుగుతుంది. దీనిలో భాగంగా సోమవారం రోజన గర్భిణీ స్త్రీలకు ఆహారం మరియు పౌష్టికాహార పంపిణీ అందించే ఈ కార్యక్రమం ను వైద్యశాలలో ని డాక్టర్ల తో కలిసి ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు నిర్వహించడం జరిగినది. అంబారు పేట శ్రీ సద్గురు బోదానందస్వామి చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో



గర్భిణీ స్త్రీలకు భోజనం మరియు పౌష్టికాహారం ఏర్పాటు చేయడమైనది. ప్రతినెలా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమము నచ్చి శ్రీ సద్గురు బోదానంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇక నుండి ప్రతి నెల 9 వ తేదీ న పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలియజేశారు . ఈ కార్యక్రమం లో శ్రీ బోధనంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, భక్తులు, మరియు వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ,సూపరింటెండెంట్ డాక్టర్ . సత్యనారాయణ , సీనియర్ గైనకాలజిస్ట్ లు డాక్టర్.సీతారావమ్మ , డాక్టర్. మాధవిలత , ఇతర వైద్య అధికారులు మరియు హెడ్ నర్సులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 కి శ్రీకారం చారిత్రాత్మక దిశగా ఆంధ్రప్రదేశ్

వాట్సప్ గవర్నెన్స్తో 450 సేవలు రెండు నెలల్లో...

వికసిత్ భారత్కు అనుసంధానంగా స్వర్ణాంధ్ర లక్ష్యం...

గ్రీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి సీఎం చంద్రబాబు...




**బాపట్ల జూన్ 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రాష్ట్ర అభివృద్ధికి దారితీసే స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంటరీని ప్రారంభించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అన్ని జిల్లాల డిస్ట్రిక్ట్ విజన్ ప్లాన్ యూనిట్లను అమరావతి సచివాలయం నుంచి సోమవారం వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047 నాటికి స్వాతంత్ర్యంకి 100 ఏళ్లు పూర్తవుతున్న తరుణంలో వికసిత్ భారత్ 2.0 లక్ష్యాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలుచేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో పేదరికం, ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించేందుకు పి 4 విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు.ఇంధన వనరుల వినియోగంలో సమర్థత, గ్రీన్ ఎనర్జీ ధర తగ్గింపుపై రాష్ట్రం దృష్టి సారించిందన్నారు.రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లా యాక్షన్ ప్లాన్లు సిద్ధంగా ఉన్నాయన్నారు.రాష్ట్రం జిల్లా నియోజకవర్గ సచివాలయాలతో అనుసంధానంగా సంపూర్ణ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.రాబోయే రెండు నెలల్లో 450 ప్రభుత్వ సేవలు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, సిపిఒ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డీఎంహెచ్ఓ విజయమ్మ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ. అనంత రాజు, ఆర్డీవో గ్లోరియా, ఇతర జిల్లా అధికారులులి పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా డే

యోగాంధ్ర 2025 అవగాహన ర్యాలీ...




**జూన్ 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ప్రతి ఒక్కరి దయనందిన కార్యక్రమంలో యోగ ఒక భాగం కావాలని చంద్రగిరి సబ్ డివిజన్ డిఎస్పి ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా డే - యోగాంధ్ర 2025 అనుగుణంగా తిరుచానూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది అవగాహన ర్యాలీని నిర్వహించారు. అవగాహన ర్యాలీలో భాగంగా తిరుచానూరు పోలీస్ స్టేషన్ వద్ద నుండి తిరుచానూరు ఫ్లై ఓవర్ కూడలి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రగిరి సబ్ డివిజన్ డిఎస్పి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దయనిందిన కార్యక్రమంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మన సనాతన ధర్మంలో యోగాకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని తెలిపారు. జూన్ 21న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న యోగాంధ్ర 2025 ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ ఎస్సైలు జగన్నాథరెడ్డి సాయినాథ్ చౌదరి అరుణ తదితర స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన అర్బన్ ఎస్ఐ జయరామిరెడ్డి




**బద్వేల్ జూన్ 9 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో సోమవారం నాడు నాలుగు రోడ్ల కూడలిలో అర్బన్ ఎస్ఐ జయరామిరెడ్డి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మొబైల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ వాహనాల తనిఖీలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎస్ వెంకటసుబ్బయ్య, శ్రీనివాస రాజు, వెంకటేష్, నాగరాజ, శ్రీనివాసులు రెడ్డి, హోంగార్డు గురవయ్య పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్త సింహాచలమును పరామర్శించిన టి.డి.పి ప్రధాన కార్యదర్శి భీమరాజు.

టి.డి.పి నాయకుడు మహేష్

**అనంతగిరి. జూన్. 9 ప్రజాజ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** మండలంలో భీం పోలు పంచాయితి గోంద్రంగుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పల్లి సింహాచలం గత కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగో లేకపోవడంతో విజయనగరం జిల్లా. ఎస్ కోట మండలం కేంద్రంలో గల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం



చేరగా సింహాచలం ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భీమరాజు.తెలుగుదేశం పార్టీ నాయకుడు బిడ్డ మహేష్ సోమవారం నాడు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. సింహాచలం తెలుగుదేశం పార్టీ వీర అభిమానిని. అకస్మాత్తుగా ఆరోగ్యం బాగో లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సింహాచలానికి మండల పార్టీ అండగా ఉంటుందని. అధర్యపడవలసిన అవసరం లేదని నాయకులు భరోసా ఇచ్చారు.

# కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలి.

ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్

**నందిగామ, జూన్ 09 (ప్రజాజ్యోతి)** నందిగామ డివిజన్ వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరుతూ ఎస్ఎం ఆర్డీవోకి ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ నందిగామ డివిజన్ వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థల పై కఠిన చర్యలుతీసుకోవాలనీ ,విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే తల్లిదండ్రులకు ఫీజులవాత విద్యార్థులకు పుస్తకాల మోత తప్పడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకంటే ఏ మాత్రం ఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ పదేపదే హెచ్చరిస్తున్నా కొన్ని సంస్థలకు నోటీసులు జారీ చేస్తున్నా ఇవేమీ తమకు పట్టనట్టుగా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి.కొన్ని యాజమాన్యాలు అయితే గత ఏడాది కన్నా ఇప్పటికీ పీజులు రెట్టింపు చేశాయి. మరికొన్ని చోట్ల రెండు,మూడు రెట్లు కూడా పెంచుకున్నాయి.ఈ దోపిడీ ఎల్.కె.జి నుండి ఆరంభమవ్రతున్నది.ఎల్.కె.జి కి లక్షలాది రూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టు కొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఆర్థిక స్థోమతలను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడి తాము సీట్లు కెటాయిస్తున్నట్లు నామమాత్రపు రసీదులు ఇస్తున్నారు .ఈదోపిడీని భరించలేక అడిగిన ఫీజులు కట్టలేక కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు.గత ఏడాది కూడా ఈ పరిస్థితి ఉండడంతో కొందరు తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. నిర్దిష్టమైన ఆరోపణలతో ఏయే యాజమాన్యాలు ఎంతెంత ఫీజులు వసూలు చేస్తున్నారో సమగ్ర వివరాలతో ఫిర్యాదులు కూడా ఎస్ఎఫ్ఎఐ చేసిన చర్యలు తీసుకోలేదు.అనుమతులు లేకుండా



నడుస్తున్న విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలనీ అధిక ఫీజుల దోపిడీ పై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ, అభిషేక్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్‌లవైపు దృష్టి సారించాలి

కలెక్టర్ వెంకట మురళి

విద్య విద్యార్థులకు ఆర్థిక బలం ఎమ్మెల్యే నరేంద్ర వరం రాజు...

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల చదువులు ఎమ్మెల్యే మాలకొండయ్య...

**బాపట్ల జూన్ 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, శాస్త్రవేత్తలు, వైద్యులుగా ఎదగాలన్న లక్ష్యంతో కృషి చేయాలి. దేశాభివృద్ధిలో వారి పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పేర్కొన్నారు. సోమవారం బాపట్లలోని సాయిరాం గార్డెన్స్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన షైనింగ్ స్టార్ 2025 అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా, మండల స్థాయిల్లో పదోతరగతిలో 164 మంది, ఇంటర్మీడియట్ లో 36 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రతిభను చాటుకున్నారు. వారికి అధికారుల చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మీ జీవితం మత్తు పదార్థాలతో నాశనం కాకూడదు. నో డ్రగ్స్ బ్రో అనే సందేశంతో సమాజానికి మార్గనిర్దేశకులుగా నిలవాలని తెలిపారు తల్లిదండ్రుల కష్టం గుర్తించి చదువులో రాణించాలి సూచించారు నేనూ ఉపకార వేతనం పొందిన విద్యార్థినే అది నన్ను ఈ స్థాయికి చేర్చింది అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. విద్యార్థులు బాగా చదివితే వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగవుతుంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు ప్రోత్సాహంగా ఈ అవార్డులను అందిస్తున్నారు అని తెలిపారు. చీరాల ఎమ్మెల్యే ఎం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ స్థాయికి సమానమైన బోధన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. పిల్లలు మన సంపద, చదువు ద్వారానే కుటుంబ భవితవ్యం మారుతుంది. అబ్దుల్ కలాం వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి అని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, డీఈవో పురుషోత్తం, ఆర్ఐఓ ఆంజనేయులు, సమగ్ర శిక్ష ఏపీసీ నాగిరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన యువనాయకుడు ఆంజనేష్ జన్మదిన వేడుకలు ఘనంగా



**బాపట్ల జూన్ 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల నియోజకవర్గం జనసేన యువనాయకుడు కారుమూరి ఆంజనేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పటేల్ నగర్ ఫస్ట్ లైనులోని జనసేన పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్, జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.పట్టణానికి చెందిన జనసైనికులు, స్థానిక టిడిపి నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై, ఆంజనేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, భవిష్యత్తులో రాజకీయంగా అంజనేష్ మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు

## నల్లమోతువారిపాలెంలో యోగాంధ్ర ర్యాలీకి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుల నేతృత్వం




**బాపట్ల జూన్ 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్లపాలెం మండలంలోని కొత్త నందాయపాలెం, నల్లమోతువారిపాలెం గ్రామాలలో యోగా కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ సభ్యుడు మరియు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని పంచాయతీ అధికారులతో కలిసి గ్రామస్తులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు.

ఈ సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో యోగా అంశంపై అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, సంబంధిత అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. యోగాంధ్రను బలోపేతం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శులు, టీడీపీ, జనసేన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సహాయం అందించాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంతకల్లు ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా

**గుంతకల్లు జూన్ 9 (ప్రజా జ్యోతి):** అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సహాయం అందించాలని, సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంతకల్లు ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి,సహాయ కార్యదర్శి మహేష్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో చిన్న చీమ నుండి మనిషి వరకు బ్రతకాలి అంటే తిండి కావాలి ,అలాంటి తిండి ఉత్పత్తి చేసే రైతుకు రక్షణ కరువై ,ఉరికొయ్యలకు వేలాడుతున్నాడు .అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కార్యక్రమంలో భాగంగా రైతులకు మరియు భూమిలేని కౌవులు రైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సహాయం అందించాలి,90% సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్ని రకాల పంటల విత్తనాలు అందించాలి,ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులు దృష్టిలో పెట్టుకొని స్కిల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి 5 లక్షల వరకు పంట రుణాలు అందించాలి, ఫోర్ గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు ఎటువంటి హామీ లేని పంట రుణాలు కౌలు రైతులకు ఇవ్వాలి,కౌలు రైతుల రక్షణ సంక్షేమ



కోసం సమగ్రమైన నూతన కౌవులు చట్టాలను తీసుకొని రావాలి,దశాబ్దాలుగా వినియోగంలో ఉన్న ప్రాజెక్టులు రిజర్వాయర్లు ప్రధాన కాలువ లు పంట కాలువలు మరమ్మ తులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలి,తదితర పంటలకు ప్రక్క రాష్ట్రాలలో మాదిరిగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా కింటాలుకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలి ,పామాయి ల్, దిగుమతి సు%శీ%ఖాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఉన్న సమీక్షించాలి,ఫ్రూట్ జ్యూస్ పై కేంద్ర ప్రభుత్వం విధించిన 40 శాతం జీఎస్టీ ని రద్దు చేయాలి,నియోజక వర్గంలో 42 చెరువులు, కుటలు కబ్జాలకు గురి కాకుండా, కంచవేసి ఆంద్రీనీవా నీరుతో నింపాలని మొదలగు సమస్యలపై నాయకులు మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ రైతు సంఘం నాయకులు ఎన్ కొట్టాల్ భాష,ఆదినారా యణ,చితాంబర%శీ%,పృథ్వి, కత్తి సీన,రమేష్,వెంకటేష్ ములకలపెంట రైతు నాయకు లు పరశు రాముడు,జి కొట్టాల గ్రామ రైతులు నాగేంద్ర,రంగ నాయకులు,నాగరాజు, రాముడు,పెద్దన్న మొదలగువారు పాల్గొన్నారు.

# జూన్ 12న వైఎస్ షర్మిలా రెడ్డి కడప పర్యటనను విజయవంతం చేయాలి



డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి

**బద్వేల్ జూన్ 9 (ప్రజా జ్యోతి న్యూస్)** గుజరాత్ లో ఏఐసీసీ ఆమోదించిన తీర్మానాన్ని ప్రజలకు వివరించడానికి, జిల్లా సమస్యలను తెలుసుకోవడానికి మరియు పార్టీ పునర్నిర్మాణ దిశగా చర్యలు తీసుకోవడానికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్. షర్మిలారెడ్డి గారి కడప పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి పిలుపునిచ్చారు. ఈరోజు ఇందిరా భవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో విజయ జ్యోతి మాట్లాడుతూ “కాంగ్రెస్ పార్టీ ఎన్నో పోరాటాలను చూసిందని తిరుగుబాటు చేసినవారిని ఎదుర్కొనడంలో కాంగ్రెస్ పార్టీ కి అనుభవం ఎక్కువని పార్టీ లో గ్రూపులు రెండు మాత్రమే ఉన్నాయని %-% ఒకటి పనిచేసే గ్రూపు, రెండోది పని చేయని గ్రూపు. గ్రూపిజాన్ని పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించదని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షురాలిగా వై.ఎస్. షర్మిలారెడ్డి గారు పార్టీ శ్రేణులను ఒకతాటిపైకి తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నా రు. జూన్ 12న మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కడప ఐ.ఎం.ఎ. హాల్లో జరగనున్న పార్టీవివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ జ్యోతి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు జమ్మలమడుగు, పొద్దుటూరు, కమలాపురం, పులివెందుల శివమోహన్ రెడ్డి, ఇర్ఫాన్ బాషా, మీగడ అశోక్ రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శులు అలీ ఖాన్, సిరాజుద్దీన్, గౌస్ పీర్, సంజయ్ కాంత, రహమతుల్లా ఖాన్, రఫీఖ్ ఖాన్, మూరతోటి విజయకుమార్, సుశీల్ కుమార్, నీలం, గౌరీ, వెంకటస్వామి, ముబారక్ , రాజశేఖర్ రెడ్డి, ఫైరోజ్, మహబూబ్ బాషా, శీలం గంగయ్యతో పాటు మైనుద్దీన్ ఖాన్, కమల్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పితాని.



**పోడూరు / పెనుమంట్ర, జూన్ 9,ప్రజజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రజల అవసరాలను తీర్చేందుకు ఆధార్ సెంటర్ మల్లిపూడి లో ప్రారంభించడం జరిగిందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం మధ్యాహ్నం పెనుమంట్ర మండలం మల్లిపూడి గ్రామ సచివాలయం వద్ద ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు కొలమానం ఉందని ఆధార్ కార్డులో ఉన్న లోపాలను సరి చేసేందుకు, అలాగే కొత్త ఆధార్ కార్డులు పొందేందుకు ఆధార్ కేంద్రం దోహదం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వై రవికుమార్, ఎంపీడీవో ఎమ్మెస్ ప్రభాకర్ రావు, సర్పంచ్ దొంగ మహాలక్ష్మి, ఎంపీటీసీ దండు నాగమణి, గుడిమెట్ల సుందర్ రామిరెడ్డి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేతనం బకాయిలు వెంటనే చెల్లించాలి.సీఐటీయూ.




**పోడూరు /పెనుగొండ, ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులు, ఉద్యోగుల బకాయి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు వెంకటేశ్వరావు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో పెనుగొండ మండలం నడిపూడి గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలు చొప్పున ఉన్న వేతన బకాయిలు చెల్లించాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వినతిపత్రం అందజేశారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఆదాయం లేదని వేతనాలు ఇచ్చే బాధ్యత అంతా సర్పంచి దేనని కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి చెప్తున్నారన్నారు. పారిశుద్ధ కార్మికులు ఇద్దరు కు ఒకరే ఉన్నారని, పంచాయతీకి బిల్ కలెక్టర్ లేకపోవడంతో నీటి కుళాయి పన్నులు, ఇంటి పన్నులు ట్యాంక్ వాచర్లే వసూలు చేస్తున్నారని కార్మికులు లక్ష్మణరావు, సుబ్రహ్మణ్యం తెలిపారన్నారు.జీతాలు అడిగితే పన్నులు వసూలు చేసి ఇస్తే వేతనాలు చెల్లిస్తామని కార్యదర్శి చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, వేతన బకాయిలు చెల్లింపు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ మరియు కార్యదర్శి సమన్వయంతో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలా కానిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు.

## యోగా తోనే ఆరోగ్యాంధ్ర బాపట్లలో శిక్షణా శిబిరం ఉత్సాహంగా

యోగాంధ్ర శిక్షణలో పాల్గొన్న కలెక్టర్ - ఎమ్మెల్యే




**బాపట్ల జూన్ 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వికసిత్ భారత్ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల రథం బజారులో యోగ శిక్షణా శిబిరం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట మురళి, శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా అధికారులు, కేర్ నాచురోపతి కళాశాల విద్యార్థులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల యోగా విన్యాసాలు, జాతీయ అవార్డు గ్రహీత ఎన్. శృతి చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని, మానసిక ఒత్తిడి నుంచి విముక్తి, సంపూర్ణ ఆరోగ్యం యోగాతో సాధ్యమని కలెక్టర్ అన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో, అలాగే సూర్యలంక బీచ్‌లో 5 వేల మందితో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా తాసిల్దార్ షలీమా మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ట్రైనర్ శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డ్స్..



**గుంతకల్లు జూన్ 9 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం బ్రాంచ్ 2 విద్యార్థి జీ.కార్తీక్ కుమార్ 600 గాను 592 మార్కుల సాధించి సోమవారం అనంతపూర్ పట్టణంలో షైనింగ్ స్టార్ అవార్డు,రూ: 20000 నగదును జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఎంపికైన విద్యార్థికి శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏటీఎం సుబ్బారెడ్డి విద్యార్థిని అభినందించార.అలాగే అకాడమిక్ కోఆర్డినేటర్ నాగభూషణం,పాఠశాల ప్రిన్సిపల్ బి.పురుషోత్తం,డీన్ ప్రియాంక,సి ఇంచార్జ్ ఖాదీర్ హుస్సేన్ మరియు ఉపాధ్యా యుని,ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

# కరోనా కారణం చేత రద్దు చేయబడిన ప్యాసింజర్, ఎక్స్ ప్రెస్ రైళ్లను పునరుద్ధరించాలి

వెల్దుర్తి రైల్వే స్టేషన్లో మౌలిక వసతులు త్రాగునీటి సౌకర్యం కల్పించాలి

ప్లాట్ ఫామ్ లో కుర్చీలు, షెడ్డు నిర్మాణం తక్షణమే ఏర్పాటు చేయాలి

సిపిఐ వెల్దుర్తి మండలం కార్యదర్శి టి కృష్ణ డిమాండ్

**09-06-2025** (ప్రజా జ్యోతి రిపోర్టర్ ) రైల్వే స్టేషన్ ఎదురుగా ధర్నా చేసి అనంతరం రైల్వే స్టేషన్ మాస్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు ముందు చూపుతో వెల్దుర్తి పట్టణంలో రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసి వెల్దుర్తి మీదుగా వెళ్లే అన్ని రైళ్లు ను ఆపితే...నేటి పలకులు మాత్రం రైళ్లు ఆపకపోయినా వెల్దుర్తి ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడినా మాకు పట్టదు అన్నచందంగా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమ జసం అని ప్రశ్నించారు? కరోనా కారణంగా వెల్దుర్తి లో రద్దు చేసిన ఎక్స్ ప్రెస్ రైళ్లు ను అన్నిటిని తక్షణమే నిలుపుదల చేసే విధంగా రైల్వే ఉన్నత అధికారులపై ఒత్తిడి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు పార్లమెంటు ఎంపీ,పత్తికొండ శాసనసభ్యులు ఆ విధంగా ఆలోచన చేయాలని,కనీసం ఒక్క ఎక్స్ ప్రెస్ రైలు కూడా ఆగకపోవడం వలన గుంటూరు, విజయవాడ లేదా తిరుపతి, బెంగళూరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు డోన్ లేదా నంద్యాల కర్నూలు గుంతకల్లు ప్రాంతాలకు వెళ్లి ఎక్క వలసిన,లేదా దిగవలసిన వస్తుందని, ప్లాట్ ఫామ్ లలో ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలు షెడ్డు నిర్మాణం లేక కనీస మౌలిక సౌకర్యాలు లేక మహిళలకు మరుగుదొడ్లు లేక వృద్ధులు వికలాంగులు నడవలేని అని వారికి సౌకర్యాలు లేవని ప్రయాణికులు తాగేందుకు కనీసం పరిశుభ్రమైన నీరు లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రయాణికులు తాగేందుకు తక్షణమే ఐఎస్ఓ ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కర్నూలు లుకు బిల్డింగ్ వర్కర్స్ ప్లంబర్ వర్క్ ఇతర కార్మికులు నలుమూలాకు వెళ్లి పని చేసి జీవనం సాగిస్తుంటారు వారు సుధీర ప్రయాణాలు చేయాలంటే కేవలం రైలు మాత్రమే దిక్కు... కానీ



రైలు ఆగకపోవడంతో వారి పొట్ట కొట్టినట్లు అయిందని విచారం వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ వెల్దుర్తి మండల నాయకులు చిన్నమాదులు శివ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు చిన్న వ్యాపారస్తుల సంఘం కార్యదర్శి అనిల్ రైతు సంఘం నాయకులు పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


# మౌలిక వసతుల ప్రక్రియ వేగవంతం చేయాలి

**కరీంనగర్ :** జిల్లాలోని వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్షించారు.వివిధ కార్యక్రమాలు,పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, టాయిలెట్స్, కిచెన్ షెడ్, వివిధ ప్రభుత్వ భవనాల మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణాలకు పనులు మంజూరు చేశామని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన గ్రౌండింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఏఈలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులు మొదలయ్యేలా చూడాలన్నారు. ఇది వరకే మొదలైన పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్లోకి తరలించాలని ఆదేశించారు. అక్కడ అవసరమైన మరమ్మతులు చేయిస్తామని, టాయిలెట్స్ నిర్మిస్తామని, నీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అన్ని ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షం కారణంగా నీరు నిలవకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను తనిఖీ చేయాలని సూచించారు.

**ప్రజావాణికి 304 దరఖాస్తులు:**

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. 304 మంది అర్జీలు సమర్పించగా కొన్ని దరఖాస్తులు అక్కడికక్కడే





పరిష్కరించారు. ఆన్లైన్లో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డి.ఎం.డబ్ల్యూ.ఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# బాధ్యతలు తీసుకున్న 24 గంటల్లోనే రాజీనామా

**హైదరాబాద్ :** భారీ చిత్రాలకు కూడా పర్సంటేజ్ అనే విధానాన్ని తీసుకురావాలని ఎగ్జిబిటర్లు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీనికి నిర్మాతలు ఒప్పుకోవడం లేదు. ఈ పద్ధతిని గనక అమలు చేస్తే తాము తీవ్రంగా నష్టపోతామని వారు వాపోతున్నారు. ఈ వివాదం వల్ల సునీల్ నా రంగ్ తన పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోనే నారంగ్ ఈ నిర్ణయం తీసుకోవడం నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. “ నాకు సంబంధం లేకపోయినా సింగిల్ థియేటర్స్ వివాదంలోకి నన్ను లాగుతున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని” సునీల్ తన అంతరంగీకుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇటీవల బంద్ వార్తలు వచ్చిన నేపథ్యంలో.. దాని వెనుక ఆ నలుగురు ఉన్నారంటూ జరిగిన ప్రచారం కూడా సునీల్ ను కలతకు గురి చేసినట్టు తెలుస్తోంది. ఆ నలుగురిలో సునీల్ కూడా ఉన్నారని ప్రచారం జరిగింది. అది ఆయనను తీవ్రంగా బాధపెట్టిందని సమాచారం.. ఆ వ్యాఖ్యలపై దిల్ రాజు, అరవింద్ లాంటి వాళ్లు రోజుల వ్యవధిలో విలేకరుల ముందుకు వచ్చి తమ వాణి వినిపించినప్పటికీ.. సునీల్ మాత్రం సైలెంట్ అయ్యారు.. ఇక ఇటీవల చాంబర్ ఆఫ్ కామర్స్ కొత్త కార్యవర్గం విలేకరుల సమావేశం నిర్వహించింది. అందులో శ్రీధర్ అనే వ్యక్తి చేసిన వ్యాఖ్యలు సునీల్ ను తీవ్రంగా వేదనకు గురిచేసాయి.. పెద్ద హీరోలను లక్ష్యంగా చేసుకొని శ్రీధర్ ఆరోపణలు చేశారు. శ్రీధర్ చేసిన వ్యాఖ్యల వెనుక సునీల్ ఉన్నారని ప్రచారం జరిగింది. ఆ ప్రచారం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో ఏకంగా ఆయన రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీకి తెలియజేశారు.సునీల్ రాజీనామాకు కారణమైన వివాదం ఏపీలో మొదలైంది. జూన్ 1 నుంచి థియేటర్లను మూసివేస్తామని వార్తలు వచ్చాయి. చిన్న సినిమాలు తక్కువ కాదని.. పెద్ద సినిమాల మాదిరిగానే పర్సంటేజ్ ఇవ్వాలని ఎగ్జిబిటర్స్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ వల్ల సినీ పరిశ్రమ రెండు వర్గాలుగా విడిపోయింది. ఈ వివాదం నేపథ్యంలో సినిమా పరిశ్రమలో పనిచేసే పెద్దలు సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా.. ఎవరికి వారుగా దూరం జరిగిపోయారు.. ఈ వివాదం ఏప్రిల్ 19న ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లాలో మొదలైంది. తూర్పుగోదావరి జిల్లాలోని అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత సత్యనారాయణ ఈస్ట్ గోదావరి జిల్లాలో




డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ గా కొనసాగుతున్నారు. ఒక సందర్భంలో థియేటర్లను బంద్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తొలిసారిగా వ్యాఖ్యానించారు. అది కాస్త చినికి చినిగి గాలి వానలాగా మారింది. చివరికి నైజాం దాకా విస్తరించింది.. నైజాం ఏరియాకి గుండెకాయ లాంటి హైదరాబాదులో ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లు ను ఒక వేదిక బతుకు తీసుకొచ్చి చాంబర్ ఆఫ్ కామర్స్ అనేక సందర్భాల్లో చర్చలు జరిపింది. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. ఒకానొక దశలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్స్ మధ్య విపరీతమైన గొడవలు వచ్చాయి. దీని అందరికి కారణం పర్సంటేజ్, రెంట్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఎగ్జిబిటర్ల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని.. దానికోసం ఒక కమిటీని నియమిస్తామని చాంబర్ ఆఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మే 24 లో సమావేశం నిర్వహించి చర్చలు కూడా జరిపింది.. ఇక ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఒక లేఖ వచ్చింది. దీంతో మే 25, మే 26న అల్లు అరవింద్, దిల్ రాజు వరుసగా విలేకరుల సమావేశాలు నిర్వహించి తమ వివరణ ఇచ్చుకున్నారు..” ఆ నలుగురిలో మాకు స్థానం లేదు. అసలు అందులో మేము లేము. పవన్ కళ్యాణ్ సినిమా ఎవరు అడ్డుకుంటారు. అడ్డుకునే స్థాయి ఎవరికి ఉంది” అని వారి వ్యాఖ్యానించారు.. అయితే థియేటర్ల నిర్వహణ వ్యయం అంతకంతకు పెరగడం.. ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోవడం.. ఓటిటికి వెంటనే సినిమాలు వచ్చేయడం వల్ల తమకు నష్టం జరుగుతోందని థియేటర్లో ఓనర్లు చెబుతున్నారు. అయితే థియేటర్ ఓనర్ల సమస్యలు గాలికి వెళ్ళగా.. సినిమా పరిశ్రమలోని పెద్దలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఈ సమస్యలు 40 రోజులుగా సాగుతున్న వ్యవహారంలో తెరపైకి వచ్చినప్పటికీ.. పరిష్కార మార్గం మాత్రం కాన రాలేదు.. అప్పటికి దిల్ రాజు చెప్పినట్టుగానే.. ఫలు దఫాలుగా జరిగిన చర్చలు ఎటువంటి ఫలితం లేకుండానే అర్ధాంతరంగా ముగిసిపోవడం విశేషం.. థియేటర్ లలో ప్రేక్షకులు సినిమా చూపించేలాగా పరిస్థితులు కనిపించడం.. సినిమాల బడ్జెట్ ను నియంత్రణలో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యలను పరిష్కరించడానికి సాధ్యమవుతుంది. లేకుంటే నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు జుట్లు జట్లు పట్టుకొని కొట్టుకునేదాకా వస్తుంది.

## జీవితం పై విరక్తి కలిగి రైలు కిందపడి మహిళా ఆత్మహత్య



గుంతకల్లు జూన్ 9 (ప్రజా జ్యోతి): భర్త తాగుడుకు బానిస కావడంతో ఒక మహిళ జీవితంపై విరక్తి కలిగి ఆదివారం రాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుంతకల్లు పట్టణంలోని జరిగింది. గుంతకల్లు రైల్వే పోలీస్ (జి ఆర్ పి) ఎస్సై మహీంద్రా తెలిపిన వివరాల వరకు గుంతకల్లు పట్టణంలోని తిలక్ నగర్ కు చెందిన బోయ అనిత (30) భర్త బోయ సుధాకర్ వీరికి ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు సంతానం కలదు, భర్త బోయ సుధాకర్ బేల్దారి పని చేసేవాడు, భార్య అనిత కూడా కూలి పనులకు వెళ్లేదని, అయితే భర్త తాగుడుకు అలవాటు పడి పని చేయకుండా భార్య కూలిచేసిన డబ్బును కూడా తీసుకువెళ్లి తాగుడుకు ఖర్చుపెట్టేవాడని, నలుగురు పిల్లలను ఎలా పోషించాలో తెలియక అనిత రోజు మదనపడుతూ జీవితంపై విరక్తి కలిగి జూన్ 8వ తేదీన ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో సరస్వతి విద్యా మందిరము ముందర ఉన్న రైల్వే బ్రిడ్జి మీద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు జి ఆర్ పి ఎస్సై మహీంద్రా తెలిపారు.

## బాపట్లలో పి జి ఆర్ ఎస్ ద్వారా 36 మంది ప్రజల సమస్యలపై స్పందించిన ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల జూన్ 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రజల చట్టపరమైన సమస్యల పరిష్కారానికి సోమవారం నిర్వహించే “పి.జి.ఆర్.ఎస్” కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జూన్ 9న బాపట్ల పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. కుటుంబ, ఆర్థిక, భూ వివాదాలతో పాటు ఇతర సమస్యలపై జిల్లా నలుమూలల నుంచి 36 మంది ప్రజలు తన సమస్యలు వినిపించారు. ఎస్పీ వారి ప్రతీ అర్జీపై వ్యక్తిగతంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించి నివేదికలు అందజేయాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు.కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్, ఇన్స్పెక్టర్ యు. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రా లో భాగంగా యోగ పై ప్రజలకు అవగాహన

ర్యాలీ,మానవహారం.



**పాతపట్నం జూన్ 09, ప్రజాజ్యోతి న్యూస్..** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాతపట్నం లో యోగ పై అవగాహన పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నుంచి ప్రభుత్వ ఆసుపత్రి కుడలి మీదుగా మేజర్ పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్ స్టాప్ కూడలి వద్ద మానవహారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో పి.చంద్రకుమారి- మాట్లాడుతూ యోగా మానవ జీవనశైలిలో భాగమనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని బి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సనపల కిరణ్ కుమార్, మేజర్ పంచాయతీ ఈఓ వి.రామచంద్రరావు వైద్య సిబ్బంది, గవర్నమెంట్ జూనియర్ కళాశాల అధ్యాపకులు కృష్ణ, సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, పాతపట్నం టిడిపి మండల అధ్యక్షులు పైల బాబ్జి,పట్టణ- అధ్యక్షులు సైలాడ సతీష్, యోగా శిక్షకుడు కిల్లంపల్లి రమేష్,- సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీలకు త్రాగునీరు లేదు ఇంత వివక్షనా

మేము అధికారులకు నోచుకోమా

**9 -6-2025( ప్రజా జ్యోతి)** రిపోర్టర్ వెల్దుర్తి మేజర్ పంచాయతీ పరిధిలో దళితవాడకు పక్కనే ఉన్న పిసి కాలనీలో ఉన్న కుళాయిలు 24 గంటలు త్రాగునీరు కాలువలై పారుతుంది కానీ అధికారులు పట్టించుకోవడం లేదు దళితుల కాలనీ ప్రజలు త్రాగునీరు లేక అల్లాడుతున్నారు కానీ గ్రామ సర్పంచ్ పట్టించుకున్న పాపాన పోలేదు మాకెందుకులేని నిర్లక్ష్యం చేస్తున్నారు దళితుల పొట్ల దళిత కుటుంబాల పట్ల గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ అధికారులు గ్రామ సర్పంచ్ కుల వివక్ష చూపిస్తూ దళిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత నెలలో తాగడానికి నీరు రావడంలేదని దళిత యువకులు ఫిర్యాదు చేశారు పట్టీ పట్టనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్న తీరును బట్టి దళిత కుటుంబాలకు త్రాగునీరు లేకుండా చేసి దళితులు చంపాలని చూస్తున్నారా? అని అనుమానం ఎస్సీ కాలనీ పక్కనే ఉన్న బీసీ కాలనీలో నీరు వృధాగా పారిపోతుంది పక్కలో ఉన్న ఎస్సీ కాలనీకి నీరు వదలడం లేదు దీని వెనుక పెద్ద కుట్రనే ఉంది అని అర్థం అవుతుంది దళిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు దళిత కాలనీ పై వివక్ష చూపకుండా త్రాగునీరు కులాల ద్వారా అందించాలని లేదంటే భవిష్యత్తులో దళిత కాలనీ ప్రజలంతా భారీ ఎత్తున ఆందోళన చేయాలని సిద్ధమవుతున్నట్లు సమాచారం

## బిజినెస్

### రైతులకు మోడీ సర్కార్ బంపర్ ఆఫర్



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు. రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు. ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది. 2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

### స్టార్ట్‌ప్స్‌కు నిబంధనల సంకెళ్లు మోహన్‌దాస్ పాయ్

ప్రభుత్వ స్టార్టప్స్ విధానంపై ఇన్ఫోసిస్ మాజీ డైరెక్టర్/ సీఎఫఓ, ఆరిన్ క్యాపిటల్ చైర్మన్ మోహన్‌దాస పాయ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నియంత్రణలు ఈ రంగానికి పెద్ద గుది బండలా మారాయన్నారు. దీంతో దేశీయ స్టార్టప్స్ తమకు అవసరమైన పెట్టుబడుల్లో 80 శాతం విదేశాల నుంచి సమకూర్చుకోవాల్సి వస్తోందని చెప్పారు. “2014-2024 మధ్య కాలంలో స్టార్టప్స్‌పై చైనా 83,500 కోట్ల డాలర్లు, అమెరికా 2.32 లక్షల కోట్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టాయి. మనం కేవలం 16,000 కోట్ల డాలర్లతో సరిపుచ్చాం. మళ్లీ అందులో 80 శాతం నిధులు విదేశాల నుంచి వచ్చాయి. అంటే మన స్థానిక పెట్టుబడులు పెద్దగా లేవని అర్థం” అన్నారు. ఈ కారణం చేతే స్టార్టప్స్ సంఖ్యలో మన దేశం 1.65 లక్షల స్టార్టప్స్‌తో ప్రపంచంలో మూడో స్థానంలో ఉన్నా, నవ కల్పనలు పెద్దగా లేవని మోహన్ దాస్ పాయ్ స్పష్టం చేశారు.

## మరో సంచలనం సృష్టించేందుకు
# సిద్ధమవుతున్న అంబానీ




ఇప్పుడు రిలయన్స్ జియో మార్కెట్లో సంచలన సృష్టించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి లక్ష్యం భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ పరిశ్రమపైనే. ఫోన్ పరిశ్రమలో ముఖ్యాంశాలుగా నిలిచిన ముఖేష్ అంబానీ నేతృత్వంలోని కంపెనీ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ విభాగంపై దృష్టి సారించింది. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ ప్రపంచం కొనసాగుతోంది. రోజురోజుకు మార్కెట్లో సరికొత్త మొబైళ్లు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఫీచర్స్‌ను ఉపయోగించి బడ్జెట్ ధరల్లో విడుదల చేస్తున్నాయి మొబైల్ తయారీ కంపెనీలు. ఇప్పుడు రిలయన్స్ జియో మార్కెట్లో సంచలన సృష్టించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి లక్ష్యం భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ పరిశ్రమపైనే. 4+, 5+, ఫీచర్ ఫోన్ పరిశ్రమలో ముఖ్యాంశాలుగా నిలిచిన ముఖేష్ అంబానీ నేతృత్వంలోని కంపెనీ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ విభాగంపై దృష్టి సారించింది. కంపెనీ గతంలో అనేక స్మార్ట్‌ఫోన్‌లను కూడా విడుదల చేసినప్పటికీ, జియో ఫోన్ 5+ వార్తల్లో నిలుస్తోంది ఎందుకంటే ఇది సాధారణంగా రూ.30,000 లేదా అంతకంటే ఎక్కువ ధర ఉన్న ఫోన్‌లలో మాత్రమే కనిపించే ఫీచర్స్ కలిగి ఉంది. ఇది రూ. 2500 ధరల్లో అందుబాటులో ఉండవచ్చని తెలుస్తోంది. వస్తున్న లీకుల ప్రకారం.. జియో ఫోన్ 5+లో 200-మెగాపిక్సెల్ వెనుక కెమెరా ఉండవచ్చని తెలుస్తోంది. ఇది చాలా హై-ఎండ్ ఫోన్‌లు మాత్రమే కలిగి ఉంటుంది. దీని అర్థం జియో ఫోన్ 5+ మంచి నాణ్యతతో కూడిన ఫోటోలు తీయగలదని తెలుస్తోంది. దీనికి 32ఎంపీ ఫ్రంట్ కెమెరా ఉంటుంది. ఇది ఈ రోజుల్లో చాలా మిడ్-రేంజ్ ఫోన్‌ల కంటే ఎక్కువ. ఈ ఫోన్‌కు ఋూా= -లాంటి” కెమెరా ఉండవచ్చు.బ్యాటరీ కెపాసిటీ: జియో ఫోన్ 5+ 7200ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుందని చెబుతున్నారు. ఇప్పుడు రూ. 10,000 లోపు ఫోన్‌లో మీరు అరుదుగా చూసే బ్యాటరీ పరిమాణం ఇది. ఇది పవర్ బ్యాంక్‌లో మీరు ఆశించే బ్యాటరీ పవర్. ఇది 120ఔ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుందని వ్యాపిస్తున్న పుకార్ల ద్వారా తెలుస్తోంది. విద్యుత్ సరిగ్గా ఉండని ప్రాంతాల్లో నివాసించే వారికి, సమయానికి ఛార్జర్‌ను కూడా తీసుకెళ్లలేని వారికి ఎంతో ఉపయోగంగా ఉండవచ్చు. ఈ జియో ఫోన్ 5+ మీడియాటెక్ డైమెన్సిటీ చిప్‌తో నడుస్తుందని, ఇది రోజువారీ పనులు, యూట్యూబ్, లైట్ గేమింగ్, మల్టీ టాస్కింగ్‌కు సరిపోతుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. మోడల్‌ను బట్టి =ూవీ 16+దీ వరకు, స్టోరేజ్ 512+దీ వరకు ఉండవచ్చని తెలుస్తోంది. డిస్‌ప్లే సైజ్.. ఇక ఈ స్మార్ట్‌ఫోన్ 5.5-అంగుళాల డిస్‌ప్లేను 120ఎఓ రిఫ్రెష్ రేట్‌తో కలిగి ఉండే అవకాశం ఉంది. ఇది ఈ ధర శ్రేణికి అసాధారణం. ఇందులో పూర్తి 5+ సపోర్ట్, డ్యూయల్-బ్యాండ్ ఔఱ-ఖీఱ, బ్లూటూత్ 5.2 మరియు రివర్స్ ఛార్జింగ్ కూడా ఉంటాయట. దీని ద్వారా మీరు ఇతర ఫోన్‌లను ఛార్జ్ చేయవచ్చు. జియో నుంచి వచ్చే ఈ ఫోన్‌లో ఈ ఫీచర్స్ అన్ని ఉన్నట్లయితే స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వరూపాన్నే మారుస్తుంది. ఇక బేస్ మోడల్ ధర రూ.4,999, రూ.5,999 మధ్య ఉండవచ్చని వినియోగదారులు భావిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు



తాజాగా జూన్9వ తేదీన దేశీయంగా బంగారం ధరలు అతి స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారంపై కేవలం పది రూపాయలు మాత్రమే తగ్గింది. ఇటీవల బంగారం ధర ఏకంగా లక్ష రూపాయాలు దాటేసింది. మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేయడం భారతీయ సాంప్రదాయంలో ఉంది. ఇక పెళ్లి సీజన్ వచ్చిందంటే చాలు బంగారం షాపులన్ని వినియోగదారులతో కిటకిటలాడుతుంటాయి. అయితే భారతదేశంలో బంగారం అంటే మహిళలకు ఎంతో ఇష్టం. ధరలు పెరిగినా, తగ్గినా వినియోగదారులకు షాపులన్ని కిటకిటలాడుతుంటాయి. ఇక తాజాగా జూన్9వ తేదీన దేశీయంగా బంగారం ధరలు అతి స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారంపై కేవలం పది రూపాయలు మాత్రమే తగ్గింది. ఇటీవల బంగారం ధర ఏకంగా లక్ష రూపాయాలు దాటేసింది. ఆ తర్వాత క్రమ క్రమంగా దిగి వచ్చింది. ఇప్పుడు మళ్లీ లక్ష రూపాయలు దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,110 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,940 రూపాయల వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలోపై అతి స్వల్పంగా అంటే వంద రూపాయల మేర తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 6900 రూపాయల వద్ద కొనసాగుతోంది.

## తెలుగు నేలపై ఐపీఎల్ తరహా టీ20 లీగ్..
# ఆగస్టులో ఆరంభం!

పొట్టి క్రికెట్ స్వరూపాన్ని మార్చేసిన ఐపీఎల్ పలు దేశాల్లో టీ20 లీగ్స్‌కు బీజం వేసింది. ఐపీఎల్ సూపర్ హిట్ కావడంతో మనదేశంలో మహిళా క్రికెట్ పురోగతిని దృష్టిలో పెట్టుకొని బీసీసీఐ మహిళల ప్రీమియర్ లీగ్‌కు రూపమిచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్ర క్రికెట్ సంఘం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా క్రికెట్ అభ్యున్నతి కోసం గతంలో నిర్వహించిన ఐపీఎల్ తరహా లీగ్‌ను పునరుద్ధరించాలని సంకల్పించింది. ఆదివారం విజయవాడలో జరిగిన వార్షిక సమావేశంలో ఏసీఏ ప్రతినిధులు ఈ తీర్మానానికి వచ్చారు. ఇప్పటికే ఆరు పురుషుల జట్లతో ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తోంది ఏసీఏ. ఈ లీగ్ విజయవంతం కావడంతో మహిళా క్రికెటర్ల నైపుణ్యాలు మెరుగపరచడంతో పాటు వాళ్లకు జాతీయ జట్టుకు ఎంపికయ్యేలా చేయాలని ఏసీఏ లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతకుముందు మహిళా క్రికెటర్లతో ఆంధ్రా ఉమెన్స్ టీ20 లీగ్‌ను నిర్వహించిన అనుభవమూ అసోసియేషన్‌కు ఉంది. మూడు జట్లు తలపడే ఈ టోర్నీ నిరుడు అర్ధాంతరంగా వాయిదా పడింది. అయితే.. ఈ ఏడాది మరొక జట్టును చేర్చి.. మొత్తంగా 4 టీమ్స్‌తో లీగ్‌ను జరపాలనే ఉద్దేశంతో ఉన్నారు క్రికెట్ సంఘం పెద్దలు. 'మహిళా క్రికెటర్ల కోసం కార్యదర్శి ఎస్ సతీశ్ మహిళా క్రికెట్ పురోగతికి కట్టుబడి ఉన్నారు' అని సోమవారం ఆంధ్రా క్రికెట్ సంఘం అధికారి ఒకరు వెల్లడించారు. ఆగస్టులో మహిళల టీ20 లీగ్ నిర్వహణకు సన్నాహకాలు చేస్తున్నామని ఏసీఏ వర్గాలు తెలిపాయి.



ఐపీఎల్ తరహాలో టీ20 లీగ్ జరపాలనే నిర్ణయం రాష్ట్రంలో మహిళల క్రికెట్ అభ్యున్నతి ఏసీఏ కృషికి నిదర్శనం కానుంది. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(విజయవాడ ఎంపీ),

**మిథాలీ రాజ్ కన్వీనర్‌గా**

కానీ, ఏకకాలంలో అటు పురుషుల, ఇటు మహిళల లీగ్ నిర్వహణ సవాల్‌గా మారనుంది. ఎందుకంటే.. స్టేడియం, ఆటగాళ్ల కిట్, ఇతర సామగ్రి.. వంటివాటిని తరలించడం ఖర్చు, సమయంతో కూడిన పని. అయినా సరే ఆగస్టులో రెండు లీగ్స్‌ను జరిపేందుకు ఏసీఏ సిద్ధమవుతోంది. ప్రస్తుతానికి నిర్వహణ వ్యయం అంతా అసోసియేషన్ చూసుకోనుంది. త్వరలోనే దీన్ని ఫ్రాంచైజీ లీగ్‌గా మార్చాలనే ఆలోచనతో ఉంది ఏసీఏ. టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రస్తుతం ఏపీ మహిళా క్రికెట్‌కు కన్వీనర్‌గా వ్యవహరిస్తోంది. ఆమె సలహాలు సూచనలను ఆచరణలో పెడుతూ మహిళా క్రికెట్ కార్యక్రమాలను చూసుకునేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనుంది ఏసీఏ. అంతేకాదు పూర్తిగా మహిళా సభ్యులతో కూడిన సెలెక్షన్ కమిటీకి కూడా రూపమివ్వనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

### ఇంగ్లండ్‌తో తొలి టెస్టు..
### చరిత్రకు అడుగు దూరంలో బుమ్రా




ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు భారత క్రికెట్ జట్టు అన్నివిధాల సన్నదమవుతోంది. ఇప్పటికే ఇంగ్లండ్ గడ్డపై అడుగు పెట్టిన టీమిండియా.. లార్డ్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ టెస్టులకు వీడ్కోలు పలకడంతో భారత జట్టు కొత్త టెస్టు కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. అదేవిధంగా సాయిసుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్‌లకు తొలిసారి భారత టెస్టు జట్టులో చోటు దక్కగా.. వెటరన్ కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇచ్చాడు. ఇక ఈ సిరీస్‌తో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ ఆరంభం కానుంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. మొదటి టెస్టుకు ముందు టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రాను పలు అరుదైన రికార్డు ఊరిస్తోంది. ఈ మ్యాచ్‌లో బుమ్రా రెండు వికెట్లు పడగొడితే సెనా(దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డులెక్కుతాడు. ప్రస్తుతం ఈ రికార్డు పాకిస్తాన్ పేస్ బౌలింగ్ దిగ్గజం వసీం అక్రమ్ పేరిట ఉంది. సెనా దేశాల్లో అక్రమ్ 32 టెస్టులు ఆడి 146 వికెట్లు పడగొట్టగా.. బుమ్రా ఇప్పటివరకు 31 టెస్టులు ఆడి 145 వికెట్లు సాధించాడు. కాగా ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో బుమ్రా కేవలం మూడు మ్యాచ్‌లకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాడు. వర్క్‌లోడ్ మెనెజ్‌మెంట్ కారణంగా మిగిలిన రెండు మ్యాచ్‌లకు విశ్రాంతి ఇవ్వనున్నట్లు టీమిండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ వెల్లడించాడు. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, యశస్వి జైస్వాల్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, ధృవ్ జురెల్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

## స్పోర్ట్స్

### స్వదేశంలో వెస్టిండీస్, ఆస్ట్రేలియా సిరీస్.. మ్యాచ్ వేదికల్లో మార్పులు.!




ఐపీఎల్ ముగియడంతో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు అనంతరం స్వదేశంలో వన్డే సిరీస్ ఆడనుంది. మహిళల జట్టు సైతం సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి సోమవారం మ్యాచ్ వేదికలను ఖరారు చేసింది. అయితే.. షెడ్యూల్ ప్రకారం ముందస్తుగా కేటాయించిన మైదానాల్లో స్వల్ప మార్పులు చేసింది బీసీసీఐ. వెస్టిండీస్ పురుషుల జట్టు అక్టోబర్‌లో రెండు టెస్టుల సిరీస్ కోసం భారత పర్యటనకు రానుంది. ఇరుజట్ల మధ్య తొలి మ్యాచ్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో జరుగనుంది. అనంతరం 10వ తేదీన రెండో టెస్టు కోల్‌కతాలో జరగాల్సింది. కానీ, ఈ మ్యాచ్‌ను వేదికను ఢిల్లీకి తరలించింది బీసీసీఐ. నవంబర్ 14న భారత్, దక్షిణాఫ్రికాలు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో తొలి టెస్టు ఆడాల్సింది. కానీ, ఇప్పుడు ఆ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది.

**చిదంబరంలో కాదు**

హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా స్వదేశంలో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇంతకుముందు ఈ మూడు వన్డేల సిరీస్‌ను చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించాలనుకున్నారు. కానీ, కానీ, అక్కడ పిచ్, మరమ్మతు పనులు జరుగుతున్నందున వేదికను మార్చాలని బీసీసీఐ భావించింది. అందుకే వీటిలో తొలి రెండు మ్యాచ్‌లను ఛండీగఢ్‌లో, చివరి వన్డేను ఢిల్లీలో జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. అలానే భారత 'ఏ' జట్టుతో దక్షిణాఫ్రికా 'ఏ' జట్టు మ్యాచ్‌ల వేదిక కూడా మారింది. నవంబర్ 13 నుంచి మూడు వన్డే మ్యాచులకు చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇవ్వాల్సింది. అయితే.. ఈ మైదానం బదులు రాజ్‌కోట్‌లో సఫారీ ఏ జట్టుతో భారత కుర్రజట్టు తలపడనుంది.

# ఏంటి తమ్ముడు ఈ గోల హీరోయిన్లతో ట్రైలర్ డేట్ అనౌన్స్‌మెంట్!



ఇటీవల టాలీవుడ్ మూవీ ప్రమోషన్లలో డిఫరెంట్‌గా ట్రై చేస్తున్నారు. అందరికంటే కాస్త భిన్నంగా చేస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. తాజాగా నితిన్ హీరోగా నటిస్తోన్న చిత్రం 'తమ్ముడు' మేకర్స్ అదే అలానే ట్రై చేశారు. గతంలో మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసేందుకు కొత్తగా ట్రై చేశారు. తాజాగా ట్రైలర్ అప్‌డేట్ ఇ?చ్చేందుకు మరోసారి అదే స్టైల్‌నే ఫాలో అయ్యారు. హీరోయిన్లు హడావుడి చేస్తూ ట్రైలర్ డేట్ ప్రకటించారు. దీనికి సంబంధించిన వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ వీడియోలో 'నేను అడగడం వల్లే ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విషయంలోనూ అంతే' అంటూ వర్ష బొల్లమ్మ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించింది. అయితే మేము చెప్తాం అంటూ అక్కడే ఉన్న హీరోయిన్ సప్తమీ గౌడ, స్వాసిక చెబుతారు. ఈ మాట విన్న లయ అసలు మీరిద్దరు ఎవరు? అని ప్రశ్నిస్తుంది. వేరే సినిమాలో నటించి.. తమ్ముడు అనుకున్నారా? అంటూ వర్ష బొల్లమ్మ నవ్వులు పూయిస్తుంది. చివర్లో డైరెక్టర్ ఎంట్రీ ఇచ్చి.. ఏంటి మీ గోల? మీ డౌట్స్ క్లారిఫై అవ్వాలంటే ట్రైలర్ చూడండి అని అనడంతో వీడియో ముగుస్తుంది. టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తమ్ముడు ట్రైలర్‌ను జూన్ 11న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కాగా.. ఈ సినిమాలో సప్తమి గౌడ, లయ, వర్ష బొల్లమ్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ మూవీ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.



# ఆకట్టుకునేలా 'అఖండ 2' టీజర్

బాలకృష్ణ, బోయపాటి కాంబోలో వచ్చిన 'అఖండ' సూపర్ హిట్. 2021 డిసెంబరులో రిలీజైన ఈ సినిమాకు ప్రస్తుతం సీక్వెల్ తీస్తున్నారు. షూటింగ్ చాలావరకు పూర్తి చేశారు. జూన్ 10న అంటే రేపటి రోజున బాలకృష్ణ పుట్టినరోజు. ఈ సందర్భంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. తొలి భాగానికి ఏ మాత్రం తగ్గకుండా ఈసారి కూడా సినిమాని ప్లాన్ చేస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఆ విషయం అర్థమవుతోంది. తొలి భాగంతో పోలిస్తే ఈసారి బాలకృష్ణ లుక్‌లో చిన్నపాటి మార్పులు చేశారు. పొడవాటి జుత్తుతో పాటు పొడుగు గడ్డంతో బాలకృష్ణ సరికొత్తగా కనిపించారు. మంచు కొండల్లో ఆయన్ని పరిచయం చేస్తూ.. ఓ ఫైట్ సీన్ చూపించారు. 'నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైనా కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా? అమాయకుల ప్రాణాలు తీస్తావా?' అంటూ విలన్‌కి వార్నింగ్ ఇచ్చే ఓ డైలాగ్ కూడా ఉంది. మంచు కొండల్లో బాలయ్య నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ కాస్త కృత్రిమంగా అనిపించాయి. అలానే విలన్ ఎవరనేది రివీల్ చేయలేదు. ఎప్పటిలానే తమన్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ఆకట్టుకున్నాడు. సెప్టెంబరు 25న సినిమాని థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. మరి అది తేదీకి పవన్ 'ఓజీ' కూడా రిలీజ్ కానుంది. ఇద్దరూ వస్తారా? లేదంటే ఎవరైనా తప్పుకొంటారా అనేది చూడాలి? ఈ సినిమాకు బోయపాటి దర్శకుడు కాగా.. 14 రీల్స్ సంస్థతో పాటు బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని ఓ నిర్మాతగా వ్యవహరిస్తోంది. 'అఖండ' నుంచి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన బాలయ్య.. తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలతో వరస హిట్స్ అందుకున్నారు. తాజాగా రిలీజైన 'అఖండ 2' టీజర్ చూస్తుంటే మరోసారి ప్రేక్షకుల్ని అలరించడం ఖాయమనిపిస్తోంది.

# పరువాలతో పిచ్చెక్కిస్తున్న ప్రగ్యాజైస్వాల్





# కవలలను టార్గెట్ చేసి చంపే సైకో కిల్లర్.. ఓటీటీలో ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్..

ఎప్పటిలాగే ఈ వారం కూడా థియేటర్లలో పలు కొత్త సినిమాలు రిలీజవుతున్నాయి. అలాగే ఓటీటీలోనూ పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు రానున్నాయి. ఈ వారం ఓటీటీల విషయానికి వస్తే.. సమంత శుభం, మలయాళం సినిమా జింఖానా, అలాగే రానా నాయుడు లాంటి ఆసక్తికర సినిమాలు,వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వస్తున్నాయి. అయితే వీటితో పాటు ఓ ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ కూడా స్ట్రీమింగ్ కు వస్తోంది. గత నెలలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో ఈ సినిమా జనాలకు బాగా నచ్చేసింది. ఒక పట్టణంలో సీరియల్ కిల్లింగ్స్ జరుగుతూ ఉంటే వాటిని అడ్డుకునేందుకు పోలీసులు ఎలాంటి ప్లాన్ వేశారు అనేది ఈ మూవీలో చక్కగా చూపారు. ఇక ఐఎమ్‌డీబీ కూడా ఈ సినిమాకు 7.9 రేటింగ్ ఇవ్వడం విశేషం. సినిమా కథ విషయానికి వస్తే.. వైజాగ్‌లో వరుస హత్యలు జరుగుతుంటాయి. తొలుత ఈ కేసును ఏసీపీ డీల్ చేస్తాడు. అయితే విచారణ మధ్యలోనే అతనికి యాక్సిడెంట్ అవుతుంది. దీంతో సిన్సియర్ పోలీసాఫీసర్ అయిన హీరో చేతికి ఈ కేసు వస్తుంది. ఈ హత్యల విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. చనిపోయినవారంతా కవలలు అని, ఇద్దరిలో ఒకరిని మాత్రమే చంపుతున్నారని హీరో తెలుసుకుంటాడర. మరి ఈ హత్యలు చేస్తున్న సీరియల్ కిల్లర్ ఎవరు? ట్విన్స్‌లో ఒకరిని మాత్రమే ఎందుకు చంపుతున్నాడు? వారితో సీరియల్ కిల్లర్‌కు ఉన్న సంబంధం ఏంటి? పోలీసులు ఈ కేసును సాల్వ్ చేశారా? చివరకు హంతకుడిని పట్టుకున్నారా? లేదా? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ ఇంటెన్స్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ పేరు లెవెన్. నవీన్ చంద్ర హీరోగా నటించాడు. రియా హరి, శశాంక్, అభిరామి తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. లోకేశ్ అజిల్స్ దర్శకత్వం వహించారు. ఏఆర్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించారు. మే 16న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వస్తోంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా లో13 నుంచి లెవెన్ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రాలను ఇష్టపడేవారికి లెవన్ ఒక మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com